

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 29-6-2024
పేజీలు 5
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


# విశాఖ నూతన సీపీగా బాగ్చీ

## రవిశంకర్‌కి సీఐడీ అదనపు డీజీగా బదిలీ



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీస్ కమిషనర్‌గా శంకబ్రత బాగ్చి నియమితులయ్యారు. శుక్రవారం ఏపీలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారుల్ని ప్రభుత్వం బదిలీ చేసింది. అందులో భాగంగా ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకూ విశాఖ సీపీగా ఉన్న రవిశంకర్ అయ్యన్నార్‌ను సీఐడీ అదనపు డీజీగా, అలాగే శాంతి భద్రతల అదనపు డీజీగా ఉన్న శంకబ్రత బాగ్చిని విశాఖ సీపీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. వెస్ట్ బెంగాల్ కు చెందిన డాక్టర్ శంకబ్రత బాగ్చి 1996 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 1997లో ఐపీఎస్ ప్రొబేషనరీగా విధుల్లో చేరారు. దేశ రాజధాని, కోల్‌కత్తా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు రాష్ట్రంలో వివిధ హెూదాల్లో పని చేశారు. సీబీఐ జాయింట్ డైరెక్టర్ గా అత్యంత కీలక కేసులను దర్యాప్తు చేశారు. గ్రేహౌండ్స్, అసాల్ట్ కమాండర్, జమ్ములమడుగు ఎఎస్‌పీ, కడప ఓఎస్‌డీగా, కోల్‌కత్తాలోని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ స్కూల్ ప్రిన్సిపల్‌గా, నిజామాబాద్ ఎస్పీగా, ఏపీఎస్‌పీ 1వ బెటాలియన్ హైదరాబాద్ కమాండెంట్‌గా, కర్నూల్, గుంటూరు ఎస్పీలుగా, గ్రేహౌండ్స్ డీఐజీగా, సీఐడీ డీఐజీగా హైదరాబాద్, న్యూ ఢిల్లీలకు పని మిగతా 2లో

# ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్ రాజీనామా



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్‌సన్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఇంచార్జ్ రిజిస్ట్రార్ గా ప్రొ. కిశోర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. గత ఐదేళ్లలో ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి యూనివర్సిటీని భ్రష్టు పట్టించాంటూ విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా, వీసీ ఛాంబర్, వర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని, వైసీపీ పెద్దల కనుసన్నల్లోనే పనిచేశారనే అభియోగాలు ఉన్నాయి. వైసీపీ గెలుపుకోసం పరిశోధకులను ఉపయోగించుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం రావడంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

### వైజాగ్ క్రికెట్ స్టేడియంలో
# ఆటగాళ్ల సందడి

**విశాఖపట్నం, జూన్ 28, మేజర్ న్యూస్:** పీఎంపాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం 'బి' గ్రౌండ్‌లో శుక్రవారం ఆటగాళ్ల సందడి నెలకొంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ మ్యాచ్‌లు మిగతా 2లో

# ఔత్సాహికులకు ఎంఎస్ఎంఈ అండ

## -రుణాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలి
## -సిడ్బీ డిప్యూటీ ఎండీ వసంతరావు సత్య వెంకట రావు





**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** రుణాలు, రుణాల చెల్లింపు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పథకాల్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకుంటే మరిన్ని స్టార్ట్ అప్ లు రావచ్చని సీనియర్ ఫైనాన్షియల్ ఎక్స్ పర్ట్, సిడ్బీ డిప్యూటీ ఎండీ, ఐఎఫ్ సీఐ డైరెక్టర్, ఆలిండియా ఆర్థిక సంస్థల్లో 30ఏళ్ల అనుభవం కలిగిన వసంతరావు సత్య వెంకట రావు స్పష్టం చేశారు. టైప్స్ ఆఫ్ ఫైనాన్సింగ్ ఫర్ ది ఎంఎస్ఎంఈ సెక్టార్ అనే అంశంపై శుక్రవారం ఏయూలోని జీవిమ్మార్ స్మార్ట్ సెమినార్ హాల్ లో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఏయూ అలుమ్ని అసోసియేషన్ (ఏఏఏ), ఏ-హబ్, కలాం డ్రీం లాబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సత్య వెంకట రావు మాట్లాడుతూ మిగతా 2లో

# నర్సీపట్నం అభివృద్ధి ప్రదాత అయ్యన్న

## అంచెలంచెలుగా ఎదిగి అత్యున్నత స్పీకర్ స్థానాన్ని అధిరోహించిన అభివృద్ధి ప్రదాత



**నర్సీపట్నం అర్బన్, జూన్ 28, మేజర్‌న్యూస్:** చిన్నతనం నుండే ఫైర్ బ్రాండ్ గా పేరు పొందిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రజా నాయకుడిగా పేరుగాంచి నర్సీపట్నం ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడిగా అయ్యన్నపాత్రుడు పేరుగాంచారు. గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టి కేసులు భయభ్రాంతులకు గురిచేసినప్పటికీ అయ్యన్న వెన్ను విరిచి నిలబడి సవాలు చేసి మరల గెలిచి తీరుతామని శబదం చేసిన అయ్యన్న చెప్పినది చెప్పినట్టుగా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి ఎంతో కృషి చేశారు. నర్సీపట్నంలో ఎంతోమంది నాయకులు అయ్యన్న కు ప్రత్యర్థులుగా పోటీగా నిలబడినప్పటికీ వారు అందరూ కనుమరుగైపోయారు. అయ్యన్నపాత్రుడు మాత్రం తిరుగులేని నాయకుడిగా అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచి విద్య. వైద్యం. రహదారులు .భవనాలు. క్రీడలు . స్టేడియంలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే చెందుతుంది ఏరియా ఆసుపత్రిని తన మానస పుత్రికగా అభివృద్ధి చేసిన అయ్యన్న ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తాత్కాలికంగా ఒకటి రెండుసార్లు ఓటమి చెందినప్పటికీ కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గ ప్రజలు తిరిగి అయ్యన్నపాత్రుడను అందలం ఎక్కించారు. తెలుగుదేశం కూటమి విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో నర్సీపట్నంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. తన సమీప ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పై సుమారు 25 వేల ఓట్ల మెజారిటీ సాధించి ఘన విజయం సాధించారు. కౌంటింగ్ ప్రారంభం నుండి ప్రతి రౌండ్ లోను ఆదిక్యం సాధించి 19 రౌండ్లు పూర్తయ్యే సమయానికి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తన ప్రత్యర్థి పై 24,676 ఓట్ల మిగతా 2లో

# అంతా నేనే అన్న సిద్ధాంతాలకు స్వస్తి పలకండి

## ఏ కుర్చీ విలువ వారికి ఇవ్వాల్సిందే..
## : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం జూన్ 28, మేజర్‌న్యూస్:** సర్వస్వం నేనే అంతా నా కను సన్నల్లోనే జరగాలి నేనే మోనార్కను నా తర్వాతే ఎవరైనా అన్న సిద్ధాంతాలకు అధికారులు స్వస్తిపలకాలని ఏ కుర్చీకి ఆయా ప్రజా ప్రతినిధులకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాల్సిందేనని అదే సాంప్రదాయమని గత ఐదేళ్లుగా పార్వతీపురం నియోజకవర్గంలో అలా కాదని అన్నింట ఎమ్మెల్యే ముద్రతో కార్యక్రమాలు జరిగాయని తన విషయంలో అలా కూడదని ఎమ్మెల్యేగా తనకు ఇవ్వాల్సిన మర్యాద ఇస్తే చాలని అలా కాకుండా అతి కూడదని పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తన హుందాతనాన్ని పెద్దరికాన్ని శుక్రవారం ఉదయం పార్వతిపురం పురపాలక సంఘం సమీక్ష సమావేశంలో నిలబెట్టుకున్నారు. గత ఆనవాయితీ ప్రకారం మున్సిపల్ కార్యవర్గ సమావేశంలో చైర్పర్సన్ కుర్చీ ప్రక్కన ఎమ్మెల్యే కూడా ఓ కుర్చీని మిగతా 2లో

# 1న ఇంటి వద్దే పింఛన్లు

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ -వీడియో కాన్ఫరెన్స్‌లో భాగస్వామ్యమైన ఇన్ చార్జ్ జిల్లా కలెక్టర్ కె. మయూర్ అశోక్



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** జూలై 1వ తేదీన ఉదయం నుంచి ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వెలగపూడి, ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం పింఛన్లు పంపిణీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఇన్‌ఛార్జ్ జిల్లా కలెక్టర్ కె.మయూర్ అశోక్ భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం మిగతా 2లో












# అనుమతులు లేని అక్రమ కట్టడాలెన్నో?

## పొందిన అనుమతి ఒకటి, నిర్మించిన కట్టడం ఇంకొకటి



**నరసన్నపేట, జూన్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం, పరిసర ప్రాంతా లలో అక్రమ కట్టడాల జోరు హుషారుగా కొనసాగుతుంది. ఎటువంటి అనుమ తులు లేకుండా నిర్మించిన నిర్మాణాలు ఎన్నో? అనుమతులు తీసుకున్న నిర్మాణం ఒకటి, దానికి సమాంతరంగా నిర్మించినది ఇంకొకటి, అనుమతి పొందిన పత్రాలు, ప్రభుత్వానికి చెల్లించిన రుసుములు, అన్నింటిలోనూ తేడాలే, కొందరు సుడా అప్రూవలతో నిర్మాణాలు చేపడుతున్నామని ఇష్టారాజ్యంగా కనీస నియమ నిబంధనలను పాటించకుండా సాగుతున్న నిర్మాణాలు ఎన్నో? గ్రామపంచాయతీ నుండి అనుమతి పొందిన కొంతమంది నిర్మాణదారులు వారు పొందే అనుమతి పత్రాలు, కట్టే కట్టడాలకు పొంతనే ఉండడం లేదు. నిర్మాణ అనుమతి ప్రకారము నిర్మించిన ఇల్లు, వాణిజ్యసముదాయాలు నూటికి నూరుపాళ్లు లేవనది నగ్నసత్యం. ఇళ్ళ నిర్మాణం పేరిట అనుమతులు తీసుకొని వాణిజ్య మిగతా 2లో









# సిబ్బంది లేక ఇబ్బంది

## -పీహెచ్సీలలో వైద్యులు, సిబ్బంది కొరత -డిప్యూటేషన్ పేరుతో విధులకు డుమ్మా -పట్టించుకోని డీఎంఎండ్‌హెచ్‌ఓ



**సంతబొమ్మాళి/శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతియేటా వైద్యానికి కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేస్తుంది. అయినప్పటికీ సిబ్బంది లేక ఇబ్బందులతో ఆశించిన స్థాయిలో ఫలితం మాత్రం దక్కడంలేదు. గ్రామీణ ప్రాంతాల ప్రజల రోగ నిర్ధారణ విషయంలో రోగి నాడి పట్టడంలో సిబ్బంది కొరత వలన వైద్యం మమ అనిపిస్తున్నారు. పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా సాగుతూ కోట్లాది రూపాయల నిధులు విడుదల అవుతున్న నిర్లక్ష్యం అవినీతి, వైద్యుల కొరత స్టాఫ్ నర్సులు, సిబ్బంది కొరత వెరసి గ్రామీణ వైద్యం చతికిలబడుతోంది. అలానే సిబ్బంది కొరతతో కొందరికి డిప్యూటేషన్ పై నియమించగా దీనిని ఆసరాగా తీసుకుని విధులకు డుమ్మా కొడుతున్నారు. గ్రామీణ ఆసుపత్రిలో సరైన వైద్యం అందడం లేదని టెక్కలి జిల్లా ఆసుపత్రికి వెళితే అక్కడున్న ప్రతీ వైద్యాధికారి ప్రైవేట్ ప్రాక్టీస్ మోజులో పడి టెక్కలి జిల్లా ఆస్పత్రిలో నామమాత్రపు విధులు నిర్వహిస్తున్నారని వీరి పై అధికారి వారికి ఎన్నిసార్లు ఆదేశించినా, ఏ రాజకీయ నాయకులు మంత్రులు చెప్పిన వారు మాత్రం ఐ డోంట్ కేర్ అన్నట్టుగానే అక్కడ వైద్యులు ఉంటున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యవంతంగా మిగతా 2లో







# విశాఖ నూతన సీపీగా బాగ్చి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అలాగే అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్‌గా, ఏపీఎస్‌పీ బెటాలియన్ల అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా, ఇంటెలిజెన్స్ అదనపు డీజీగా, డైరెక్టర్ జనరల్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ ఎక్స్-అఫీషియో ప్రి సెక్రటరీ ఆఫ్ గవర్నమెంట్, (జీఏ అండ్ వీఏ) డిపార్ట్‌మెంట్‌లో సేవలందించారు. అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (పర్సనల్ అండ్ అడ్మిన్) అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్), డైరెక్టర్ జనరల్, ఏపీ స్టేట్ డిజాస్టర్స్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్‌రాష్ట్ర ఇంచార్జ్ డీజీపీ

# ఔత్సాహికులకు ఎంఎస్ఎంఈ అండ

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తే ఏ వ్యాపారంలోనైనా రాణించొచ్చని, వ్యాపార, పారిశ్రామిక రంగాలకు మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజస్ (ఎంఎస్ఎంఈ) ఎన్నో సేవలందిస్తోందని, అయితే ఆర్థిక అంశాలన్నీ ఒకే వేదిక కిందకు తెచ్చేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. నిపుణులు, ఔత్సాహికులు, వివిధ సంస్థల నుంచి విచ్చేసిన వారికి ఎంఎస్ఎంఈ పాత్రను ఆయన కూలంకషంగా వివరించారు. ఏపీఏ విభాగ చైర్మన్ డాక్టర్ ఈ.శంకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు తెచ్చే సంస్కరణల్ని ఆర్థిక లావాదేవీల సంస్థలు విపులీకరించాలన్నారు. ఎంఎస్ఎంఈ కేంద్ర అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీను అప్పికొండ మాట్లాడుతూ చాలా సంస్థలు ఔత్సాహికుల్ని చైతన్య చేస్తున్నాయని, ఎవరికైనా సహాయం కావాలంటే తమను సంప్రదించొచ్చన్నారు. స్టేట్ లెవెల్ కమిటీ ఎంఎస్ఎంఈ చైర్మన్ ఎస్. పాండురంగ ప్రసాద్, ఏపీ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సీహెచ్ గణపతి మాట్లాడుతూ పరిశ్రమ ల్ని స్థాపించేవారికోసం తమ శాఖలు ఎన్నో విధాలుగా ఉపయోగ పడుతున్నాయని, పథకాల వివరాలు, ఆర్థిక అంశాలకు సంబంధించి తమ కార్యాలయాన్ని సంప్రదించొచ్చని, వెబ్ సైట్ ను చూడొచ్చని సూచించారు. నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడి దేశ, రాష్ట్ర ఆర్థిక రంగాలకు వ్యాపార, పారిశ్రామిక వేత్తలు ఊతమివ్వాలని కోరారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఏపీఏ సేవల్ని అక్కడి వారంతా అభినందించారు.

# వైజాగ్ క్రికెట్ స్టేడియంలో ఆటగాళ్ల సందడి



(మొదటి పేజీ తరువాయి)

ఈ స్టేడియంలో ఆదివారం నుంచి జుల్కె 13వరకు జరగనున్నాయి. పోటీల్లో రాయలసీమ కింగ్స్, కోస్టల్ రైడర్స్, ఉత్తరాంధ్ర లయన్స్, గోదావరి ట్కెటాన్స్, బెజవాడ ట్కెగర్స్, వైజాగ్ వారియర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా జట్ల కెప్టెన్లు కె.ఎస్.భరత్, పి.గిరినాథ్‌రెడ్డి, సి.ఆర్.జ్ఞానేశ్వర్, ఎస్.కె.రషీద్, జి.గుల్ఫామ్ సాలెతో పాటు మిగిలిన ప్లేయర్లు కూడా ముమ్మరంగా ప్రాక్టీసు చేశారు.

# నేటి నుంచి వారం పాటు ఉచితంగా సురభి నాటకాలు

## ఆధునిక సాంకేతికతో కళాభారతిలో ప్రదర్శనలు



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** భారతదేశ నాటక రంగ చరిత్రలో సురభికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది గత 140 సంవత్సరాలుగా భారతదేశం అంతటా అలాగే బర్మా, ప్యారిస్ లాంటి ఇతర దేశాల్లో కూడా ఈ నాటకాలను ప్రదర్శించడం జరిగింది. అటువంటి సురభి నాటకాలను విశాఖ జిల్లా వాసులకు పరిచయం చేసింది బాదంగీర్ సాయి, రంగసాయి నాటక సంఘం. ఇప్పటివరకు సుమారు వందకు పైగా సురభి నాటకాలను విశాఖలో ప్రదర్శించడం జరిగింది. ఇప్పుడు రంగసాయి నాటక సంఘం ఈనెల 29వ తేదీ నుంచి విశాఖపట్నం. మద్దిలపాలెం కళాభారతి ఏ.సి. ఆడిటోరియం వేదికగా సుమారు వారం రోజులు పాటు ఈ సురభి నాటకోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 29వ తేదీ నుంచి జూలై 5 వరకు ప్రతిరోజు సాయంత్రం 6.15 ని.లకు సభా కార్యక్రమం, 6.45 ని.లకు ఈ సురభి నాటకాలు ప్రదర్శించడం జరుగుతుంది. జూన్ 29వ తేదీన మాయాబజార్, 30వ తేదీన భక్త ప్రహ్లద, జులై 1వ తేదీన లవకుశ, 2వ తేదీన భూకైలాస్, 3వ తేదీన పాతాళ భైరవి, 4వ తేదీన శ్రీకృష్ణ లీలలు, 5వ తేదీన మరొకసారి మాయాబజార్ నాటకాన్ని పూర్తిగా కళాభారతి వారి సౌజన్యంతో ఆరోజు ప్రదర్శన జరుగుతుంది. ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులుగా బాదంగీర్ సాయి మరియు సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు వ్యవహరిస్తారు. ఎస్.ఆర్.కె. ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఎమ్. ఎస్. ఏన్. రాజు, కంచర్ల అచ్యుత్ రావు, కళా హాస్పిటల్ డాక్టర్ పి.వి. రమణమూర్తి, వి.వి. నామనరావు, వి.వి.రమణ మూర్తి, డాక్టర్ సూరపనేని విజయకుమార్, మావూరి వెంకటరమణ, పైడా కృష్ణ ప్రసాద్ వంటి కొంతమంది నగర పెద్దల సహకారంతో ఈ సురభి నాటకోత్సవాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ నాటకాల్ని తిలకించడానికి ఏ విధమైన ప్రవేశము లేదు. అందరూ ఆహ్వానితులే, నాటకాన్ని తిలకించిన తర్వాత ప్రేక్షకుల తమ సహాయ సహకారాలు ఆ సురభి కళాకారులకు, సురభి సహాయ నిధికి అందజేయగలరు. కావున ఈ సదవకాశాన్ని విశాఖ నగర ప్రజలు అందరూ కూడా కుటుంబ సమేతంగా తిలకించడానికి విచ్చేయవలసినదిగా మీడియా సమావేశంలో నిర్వాహకులు తెలియజేశారు. అత్యాధునిక యానిమేషన్స్ కు ధీటుగా మానవ మేధస్సు కు ఆశ్చర్యం అద్భుతాలు సురభి నాటకాలు, పద్య నాటకం మన సంస్కృతి, సురభి నాటకం మన సంపద, ప్రోత్సహించడం మన అందరి భాద్యత అని విశాఖ ప్రజలకు రంగసాయి నాటక సంఘం అధ్యక్షులు బాదంగీర్ సాయి ప్రత్యేకంగా పిలుపు ఇచ్చారు.

# ఏపీ పీజీ సెట్ 2024 ఫలితాల్లో కాకినాడ ఆదిత్య విద్యార్థినిల హవా

**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళంలోని ఎల్ఐసి కార్యాలయం పక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల్లో గురువారం విడుదల చేసిన ఏపీ పీజీ సెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో కంప్యూటర్ ఫాన్స్ విభాగంలో శిరీష 7 ర్యాంకు, 100 వందలోపు 7,13,16,21,24,53,66,76, ర్యాంకులు మరియు ఫిజికల్ సైన్స్ విభాగంలో 25,32 ర్యాంకులు, స్టాటిస్టిక్ విభాగంలో 64,100 ర్యాంకులు, మ్యాథ్స్ విభాగంలో 15,80, ర్యాంకులు, ఎలక్ట్రానిక్స్ విభాగంలో 90 ర్యాంకులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి ప్రిన్సిపాల్ కె. శివ శంకర్ తెలియజేశారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఐసెట్లోనే కాకుండా పీజీ , ఎడ్ సెట్ ఫలితాల్లో కూడా ఉత్తమ ప్రతిభ చూపించారన్నారు ర్యాంకులు సాధించిన విద్యార్థులు మంచి క్యాంపస్ కొలువులు కూడా సాధించారన్నారు కళాశాల ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే వేణు ఉపాధ్యాయ ఉపాధ్యాయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు విద్యార్థులకు కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి సెక్రెటరీ డాక్టర్ సుగుణ రెడ్డి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి . ఈ వి ఎల్ నాయుడు చేరుకోవాలని ఆకాంక్షించారు

# నర్సీపట్నం అభివృద్ధి ప్రదాత అయ్యన్న

(మొదటి పేజీ తరువాయి)

మెజారిటీ సాధించారు. ఒకే పార్టీ, ఒకే నియోజకవర్గం నుంచి ఆయన పదోసారి పోటీ చేసి రికార్డు సృష్టించడమే కాకుండా నర్సీపట్నంలో ఎమ్మెల్యేగా ఏడోసారి విజయం సాధించారు. అయ్యన్న విజయంతో నర్సీపట్నం టిడిపి సంబరాలు అంబరాన్న%శీ%టాయి. ఆయన స్వగృహం కార్యకర్తల కోలాహలంతో నిండిపోయింది. వార్డు వార్డులలో టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ తమ ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు 1983 నుండి నర్సీపట్నం నియోజకవర్గం నుండే ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలో ఉంటున్నారు. ఆయన ఎప్పుడూ నియోజకవర్గాన్ని మార్చలేదు. ఇప్పటికి పదిసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన ఏడుసార్లు విజయం సాధించి రికార్డు నెలకొల్పారు. 1996లో రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆయన పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి ఎంపీగా కూడా పోటీ చేసి విజయం సాధించారు. రాజకీయ ఆర%శీ%గ్రేట్రం చేసిన నాటినుండి ఒకే పార్టీలో కొనసాగిన ఘనత అయ్యన్నపాత్రుడు సొంతం. పదవుల కోసం పార్టీలు మారుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కూడా ఊపిరి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని ఆయన ప్రకటించడం పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు తార్కాణం. నర్సీపట్నం నియోజకవర్గంలో నుండి శాసనసభ్యులుగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడను అధిష్టానం గుర్తించి రాష్ట్రంలోనే అత్యున్నత స్పీకర్ పదమును అప్పగించింది . స్పీకర్ పదవిని అధిరోహించిన అయ్యన్నపాత్రుడు స్పీకర్ స్థానానికి వన్నె తెచ్చే విధంగా ఆయన సంభాషణ మాట తీరు అందరిని ఆకట్టుకుంది పదవి చేపట్టిన దగ్గర నుంచి హౌస్ లో ఎలా ఉండాలి సమస్యను ఎలా పరిష్కారం చేయాలి ఎలా ప్రజెంటేషన్ చేయాలి అనే విధంగా అందరూ సిద్ధపడాలని అవసరమైతే ట్రైనింగ్ ఇప్పిస్తామని స్పీకర్ ప్రకటించారు దీంతో ముఖ్యమంత్రితో సహా సభ్యులందరూ ఫైర్ బ్రాండ్ అయ్యన్న ఇంత చక్కగా సభను నడుపుతున్న తీరును చూసి ఆశ్చర్యపోయారు కాగా నియోజకవర్గంలో ఎక్కువసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాక , ఎక్కువసార్లు మంత్రిగా పనిచేసిన ఘనత అయ్యన్నపాత్రుడు సొంతం చేసుకొని అత్యున్నత సింహాసనము అయినా స్పీకర్ స్థానాన్ని స్వీకరించి తిరుగులేని నాయకుడిగా జెండాను ఎగురవేశారు. గెలుపొందిన వెంటనే అభివృద్ధిపై దృష్టి పెట్టిన అయ్యన్న అభివృద్ధి అంటే ఎలా ఉంటుందని రుజువు చేశారు. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసివేయడంతో అయ్యన్నపాత్రుడు కుటుంబం సొంత నిధులతో . ప్రభుత్వ ఆసుపత్రి వద్ద . శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మ వారి గుడి వద్ద పేదవారికి పట్టెడు అన్నం పెడుతున్నారు. ప్రభుత్వము అధికారికంగా అన్నా క్యాంటీన్ ను ప్రారంభించే వరకు సొంత నిధులతో పేదవారికి పట్టెడు అన్నం పెట్టాలని ఆలోచనతో అన్నా క్యాంటీన్ను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# అంతా నేనే అన్న సిద్ధాంతాలకు స్వస్తి పలకండి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయడంతో పరిస్థితి గమనించిన ఆయన అది కాదని గౌరవ అధ్యక్ష స్థానంలో తనకు కేటాయించాల్సిన చోట కుర్చీ ఉంటే చాలని మున్సిపల్ సమావేశానికి అంతిమంగా చైర్పర్సన్ నిర్ణయాధికారం ఉంటుందని అలా కాకుండా ఆమెను రబ్బర్ స్టాంప్ చేయడం తనకి ఇష్టం ఉండదని ఆయా ప్రజా ప్రతినిధులు ఎవరి అధికారాలను బాధ్యతలను నిబద్ధతతో చేస్తే సరిపోతుందని సున్నితంగా గుర్తుచేస్తూ తిరస్కరించారు. దాంతో అధికారులు అప్పటి అధికార ప్రస్తుత విపక్ష కౌన్సిల్ శభాష్ జై చంద్ర అంటూ ఒక్కసారిగా నినాదాలు చేయడం సమావేశం ప్రత్యేకతను చాటుకుంది. గతంలో జరిగిన సమావేశాలకు భిన్నంగా మున్సిపల్ పాలకవర్గ నెలవారి సమావేశం శుక్రవారం జరగడంతో పలు అంశాలపై కోలంకషంగా సభ్యులు ఎజెండాలోని అంశాలను చర్చించి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం దక్కింది. మరింత ముఖ్యంగా గత మూడేళ్ల పాలకవర్గ సమావేశాల్లో పొందుపరచని ఖర్చులు రాబడులు ఇతర గణాంకాలు ఈసారి ఎజెండాలో పొందుపరచడంతో కౌన్సిల్ సభ్యులు హర్షత్ రాకాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దిశ నిర్దేశంతో ఇకమీదట మున్సిపల్ పరిధిలోని అన్ని వివరాలు నిష్పక్షపాతంగా సభ్యులందరికీ తెలిసే విధంగా ఉండాలని నిర్ణయానికి రావడంతో పొందుపరిచినట్లు కమిషనర్ సభాముఖంగా స్పష్టం చేశారు. మరింత ముఖ్యంగా సమావేశంలో ఏమైనా అవంతరాలు చోటు చేసుకుంటాయేమో నన్న అనుమానంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఉందన్నడో లేని విధంగా పోలీస్ బలగాలు కార్యాలయం చుట్టూ ముహరించడం గమ నార్హం. ఇకపోతే చైర్ పర్సన్ బోను గౌరవిస్తుంది అధ్యక్షతన ఎమ్మెల్యే బోనుల విజయ్ చంద్ర గౌరవ సభ్యులుగా హాజరైన సమావేశాన్ని కమిషనర్ శ్రీనివాసరావు అంశాలవారీగా ఎజెండా చదివి సభ్యుల ఆమోదాన్ని తీసుకున్నారు.

రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిగా జరిగిన పార్వతీపురం పురపాలక సాధారణ సమావేశం ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఆశ్చర్యాలు లేకుండా ముగిసింది. సమావేశంలో 30 వార్డుల కౌన్సిలర్ సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సిబ్బంది లేక ఇబ్బంది

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఎన్నో ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత నిర్లక్ష్యంతో అనుకున్న ఫలితాలు రావడం లేదని విమర్శలు లేకపోలేదు. 24 గంటలు వైద్య సేవలు అందిస్తామని ప్రభుత్వం కనీస స్థాయిలో కూడా సిబ్బంది నియమించ లేకపోతుంది. సంతబొమ్మాళి మండలంలో ఉన్న నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులతో పాటు వైద్యులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఉన్న అరకొర సిబ్బందిని డెప్యుటేషన్ పై వేరే చోటకి పంపించడం గమనార్హం. పి హెచ్ సి ల వారీగా సిబ్బంది కొరత వివరాల్లోకి వెళితే

**సంతబొమ్మాళి:-**

మండల కేంద్రమైన సంతబొమ్మాళి పరిధిలో సుమారుగా 16000 మంది జనాభా ఉండగా 3 సబ్ సెంటర్లు ఉన్నాయి. ఇక్కడ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది కొరత లేనప్పటికీ, నైట్ వాచ్ మెన్, వాష్ రూమ్ కొరత ఉన్నట్లు తెలుస్తోంది.

**దండుగోపాలపురం:-**

ఇక్కడి ఆరోగ్య కేంద్రం పని చేసేది 24 గంటలు అయినప్పటికీ వైద్యాధికారి ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. ఈ పిహెచ్ సి పరిధిలో సుమారుగా 16 వేల మంది పైగా జనాభా ఉండగా 3 సబ్ సెంటర్లు ఉన్నాయి. సిబ్బంది విషయానికి వస్తే ఒక వైద్యాధికారి ఒక పిహెచ్ఎన్ , ఇద్దరు ఏఎన్ఎంలు కొరత ఉన్నప్పటికీ జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకపోవడం గమనరహం.

**బోరుభద్ర:-**

ఈ ఆసుపత్రి 24 గంటలు కాగా దీని పరిగణలో సుమారుగా 22 వేల జనాభా ఉండగా నాలుగు సబ్ సెంటర్లు ఉన్నాయి. ఈ ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు స్టాఫ్ నర్స్ లు, ఒక సూపర్వైజర్, ఇద్దరు ఏఎన్ఎంలు, ఒక ఈవో, ఒక పీహెచ్ఎన్, కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం ఏ మేరకు బోరుబద్ర ఆసుపత్రిని పర్యవేక్షించి విధులు నిర్వహిస్తున్నారన్నది డిఎం అండ్ హెచ్ ఓ పనితీరుకు అద్దం పడుతోంది. ఆసుపత్రిలో సిబ్బంది అత్యవసరమని , ఇంత మంది సిబ్బంది కొరత ఉంటే రోగులకు వైద్య సేవలు ఎలా అందుతాయని అందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**నౌపడ:-**

ఈ ఆరోగ్య కేంద్రం పేరుకే 24గంటల ఆసుపత్రిగా నిలిచింది. ఇక్కడ ఇద్దరు డాక్టర్లు ఉన్నప్పటికీ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో అన్న చందాగా ఆసుపత్రి పని తీరు ఉందని తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

గతంలో ఈ పీహెచ్సీలో వైద్యాధికారిని డమ్మీ సెలవు చీటీ పెట్టి విధులకు దుమ్మా కొట్టిన డిఎం అండ్ హెచ్ ఓ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, ఇటీవల ఇదే ఆసుపత్రికు పురిటి నొప్పులతో, రక్తస్రావంతో వచ్చిన గర్భిణీ కు వైద్యం అందించేందుకు వైద్యులు, సిబ్బంది లేక నిండు గర్భిణీ ప్రసవ వేదన పడినప్పటికీ వైద్య సిబ్బందిపై డిఎం అండ్ హెచ్ ఓ నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గ్రామస్తులకు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆస్పత్రిలో సిబ్బంది 24ఐ7 అందుబాటులో ఉండి విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొంతమంది సిబ్బంది శనివారం ఉదయం బయోమెట్రిక్ వేసి మళ్లీ సోమవారం మధ్యాహ్నం ఆసుపత్రిలో దర్శనమిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఆసుపత్రి పరిధిలో సుమారుగా 22000 జనాభా ఉండగా 3 సబ్ సెంటర్లు ఉన్నాయి. అయితే ఈ ఆసుపత్రికి సిబ్బంది కొరత ఎప్పటి నుంచో వెంటాడుతుందని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇక్కడ పని చేయవలసిన రెగ్యులర్ స్టాఫ్ నర్స్ బదిలీపై వెళ్లగా ఆమె స్థానంలో వేరొక సిబ్బందిని నేటికి భర్తీ చేయలేదు. ఈపిహెచ్సికి ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఇద్దరు ఏఎన్ఎంలు కొరత ఉంది. అలాగే ఈ పిహెచ్సి ఆవరణలో ఉన్న కంటైన్మెంట్ బిల్డింగులో కంటిజెన్సీ వర్కర్స్ ( నైట్ వాచ్మెన్, స్వీపర్) తో పాటు ఇతరులు ఉండడంతో ఇటీవల ఆస్పత్రిలో వివాదాస్పదంగా మారినట్లు తెలుస్తోంది. ఎంటైన్మెంట్ బిల్డింగులు ఉన్నవారికి అనుమతులు ఎవరిచ్చారని, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని సిబ్బంది, గ్రామస్తులకు ప్రశ్నార్థకంగా మారింది.

నౌపడ ఆరోగ్య కేంద్రంపై జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షించి సరైన చర్యలు చేపట్టకపోతే రోగులకు వైద్య సేవలు అందడం కష్టమవుతుందని పలువురు భావిస్తున్నారు.

**డి ఎం అండ్ హెచ్ ఓ పట్టించుకోరు.. ఫోన్ కాల్స్ పిక్ చేయరు :**

మండలంలో నౌపడ, దండుగోపాలపురం, బోరుభద్ర పిహెచ్ సి లకు సిబ్బంది, వైద్యుల కొరత వేధిస్తుంది. జిల్లా వైద్యాధికారికి ఆసుపత్రుల పరిస్థితి, సమస్యలపై వివరించేందుకు ఎన్నిసార్లు డిఎం అండ్ హెచ్ ఓకు చేసిన కనీసం ఒక్కసారైనా స్పందించి ఫోన్ పిక్ చేసిన దాకాలు లేవని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు జిల్లా వైద్యాధికారి దృష్టికిలో శ్రీకాకుళం వెళ్లలేక ఫోన్ చేసిన ఆమె స్పందించకపోవడం పలువురు ఆవేదనకు గురవుతున్నారు. తూతూ మంత్రంగా జిల్లాలో అరకురా పిహెచ్సిలను సందర్శిస్తున్నారే తప్ప వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న అరకొర సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకుపోతున్నారు. పేదవాడికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందడం గగనంగా మారింది. సిబ్బంది కొరత ఉన్న ప్రతి ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది పూర్తిస్థాయిలో నియామకం చేపట్టాలని గ్రామస్తులు కోరుచున్నారు. వర్షాకాలం సీజన్ దాటకముందే ఖాళీలు భర్తీ చేయాలి. ఇప్పటివరకు డిప్యుటేషన్ పేరుతో విధులకు దుమ్మా కొడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని, డిప్యూటేషన్లు రద్దు చేయాలని లేదంటే త్వరలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని పలువురు పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రి వైపు మొగ్గుచూపితే అటువంటి వారికి దారిలో పెట్టాల్సిన జిల్లా అధికారి ఎక్కువగా ప్రైవేట్ ఆస్పత్రుల వైపు మొగ్గు చూపుతున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా వైద్యాధికారులను గాడిలో పెట్టాల్సిన జిల్లా అధికారి గాడి తప్పుతుందని విమర్శలు ఉండనే ఉన్నాయి. ఏజెన్సీ ఏరియాలో విధులు నిర్వహించాల్సిన కొంతమంది సిబ్బందిని డిప్యూటేషన్ పేరుతో శ్రీకాకుళం డి ఎం అండ్ హెచ్ఓ కార్యాలయానికి రప్పించి, ఆ జిల్లా అధికారి ఓ ప్రైవేటు ఆసు పత్రి సేవలకు ఉపయోగిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా ఉన్న తాధికారులు పర్యవేక్షిస్తే నిజాలు బయటకు వస్తాయని పలువురు భావిస్తున్నారు.

# ఆర్జీయూ కేటి దరఖాస్తులు పరిశీలన

శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్: 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆర్ జి యు కె టి పరిధిలోని నూజివీడు , ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు క్యాంపస్లలో ఆరేళ్ల సమీకృత బిటెక్ ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన వివరాలను అడ్మిషన్ కన్వీనర్ ఆచార్య ఎస్ అమరేంద్ర కుమార్ శుక్రవారం వెల్లడించారు 25 జూన్ 2024 సాయంత్రం ఐదు గంటలకు అప్లికేషన్స్ దరఖాస్తు గడువు ముగిసింది మొత్తం దరఖాస్తు సంఖ్య 53,863 ప్రభుత్వ పాఠశాల నుండి 34,154 మంది ప్రవేట్ పాఠశాలల నుండి 19,671 మంది పక్క రాష్ట్రాల నుండి 38 మంది దరఖాస్తు చేసుకున్నారు ప్రత్యేక కేటగిరీలో సైనిక సంతతి విభాగంలో 25 82 మంది ఎన్సిసి విభాగంలో 18 30 మంది స్పోర్ట్స్ విభాగంలో 11 62 మంది దివ్యాంగుల విభాగంలో 332 మంది భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో 270 మంది దరఖాస్తు చేసుకోగా వారికి నూజివీడు క్యాంపస్ నందు దరఖాస్తులు పరిశీలన జరుగుతుంది ప్రత్యేక కేటగిరి అభ్యర్థులు దరఖాస్తు పరిశీలన సైనిక సంతతి 1-7-2024 నుంచి 3-7-2024 వరకు విభాగం 3-7-2024 నుంచి 5-7-2024 దివ్యాంగుల విభాగం 3-7-2024 క్రీడా విభాగం 3-7-2024 నుంచి 5-7-2024 వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 2-7-2024 నుంచి 3-7-2024 వరకు క్యాంపస్ ల వరికి ఎంపికైన విద్యార్థులు జాబితా 11-7బి2024 విడుదల చేయబడుతుంది ఎంపికైన విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన నూజివీడు ప్రాంగణం జూలై 22, 23 తేదీలలో ఇడుపులపాయ ప్రాంగణంలో జూలై 22 ,23 ఒంగోలు ప్రాంగణంలో జూలై 24, 25 తేదీలలో శ్రీకాకుళం ప్రాంగణంలో జూలై 26, 27 తేదీల్లో జరుగుతుంది దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏదైనా కారణం చేత ప్రత్యేక కేటగిరి సర్టిఫికెట్ పెట్టడం మర్చిపోయిన ఎడల వారి సంబంధిత సర్టిఫికెట్ తీసుకొని పైన పేర్కొన్న తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొరకు నూజివీడు క్యాంపస్ కి అభ్యర్థి యొక్క మెరిట్ క్యాటగిరి ప్రకారం ఆన్లైన్ అప్లికేషన్లు ఇచ్చిన ప్రాధాన్యత ఆధారంగా క్యాంపస్ కేటాయించబడుతుంది ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్మిషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత క్యాంపస్ల మధ్య అభ్యర్థుల అంతర్గత బదిలీ అనుమతించబడదని తెలిపారు

# పాన్ షాపులపై మున్సిపల్ సిబ్బంది దాడులు

## ప్లాస్టిక్ అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం : మున్సిపల్ కమిషనర్




**బొబ్బిలి, జూన్ 28, మేజర్‌న్యూస్:** పట్టణం లోని కిరాణా, పాన్ షాపులు లో ప్లాస్టిక్ అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి లోని పలు షాపులలో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్లాస్టిక్ గ్లాసులు అమ్మకాలపై మున్సిపల్ అధికారులు కొరడా జులుపించారు . పూల్ బాగ్ రోడ్డులో ఉన్న షాపులను శానిటరీ ఇన్స్పెక్టర్ శివ, శానిటేషన్ సిబ్బంది తనిఖీ చేసి ప్లాస్టిక్ గ్లాసులను సీజ్ చేశారు. రెండు షాపులు నుంచి ప్లాస్టిక్ గ్లాసులను సీజ్ చేసి జరిమాన విధించారు. మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉందని, అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి హెచ్చరించారు.

# 1న ఇంటి వద్దే పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదీన పింఛన్ల పంపిణీ కోసం శనివారమే బ్యాంకుల ద్వారా నిధులు విత్ డ్రా చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పెంచిన పింఛనుతో పాటు ఎరియర్ తో కలిపి ఒక్కొక్కరికి రూ. 7వేలు చొప్పున 11 కేటగిరీలకు చెందిన పింఛను దారులకు ఇంటి వద్దనే అందజేయాలని సూచించారు. 1వ తేదీ ఉదయం 06.00గం.ల నుంచి సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ కావాలని, అదే రోజు సాయంత్రానికి బట్వాడా పూర్తికావాలని తెలిపారు. మిగిలిన వారు ఎవరైనా ఉంటే మరుసటి దినం పంపిణీ చేయాలని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పంపిణీ అనంతరం లబ్ధిదారుల నుంచి అక్నాలెడ్జ్మెంట్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహనాధికారి ఎం. పోలినాయుడు, డిఆర్డిఏ పథక సంచాలకులు శోభారాణి,డిఎల్డిఓ ఆర్. పూర్ణిమాదేవి, యుసిడి పథక సంచాలకులు ఎం.వి.డి ఫణిరామ్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని అక్రమ కట్టడాలెన్నో?

(మొదటి పేజీ తరువాయి)

సముదాయాలుగా మార్చినవి, ఒక్క ఫ్లోర్ కు అనుమతులు తీసుకొని ఐదు ఫ్లోర్ల వరకు నిర్మించిన నిర్మాణాలు పట్టణంలో అనేకం. గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో నిర్మాణదారులు పొందిన అనుమతులు వారు నిర్మిస్తున్న నిర్మాణాలకు ఎక్కడా పొంతనకుదరడం లేదు. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్న అధికారులు అందిన కాడికి పుచ్చుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు బోగట్ట! అక్రమ నిర్మాణాలపై త్వరలో సమగ్ర కథనాలతో మీ ముందుకు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైటీకరణ ఆపాలి

## -ప్రభుత్వాలు ఉత్తరాంధ్ర ప్రజలకిచ్చిన ప్రధాన ఎన్నికల హామీని అమలు చేయాలి -పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి డిమాండ్



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవీటీకరణ ఆపాలని పీవో డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 1262రోజులుగా కార్మిక ప్రజాల సంఘాల ఆధ్వర్యంలో నిరవధిక ధర్నా జగురుతున్నది. 1263రోజున నిరవధిక ధర్నాను ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ విశాఖ జిల్లా కమిటీ శుక్రవారం నిర్వహించింది. పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి మాట్లాడుతూ ..కేంద్రం మరియు రాష్ట్రంలోనూ కొత్తగా ఏర్పడిన నూతన ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయడానికి ఉన్న అవకాశాలను వినియోగించి ఆపాలన్నారు. గత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి నర్శింహారెడ్డి గారు ఇచ్చిన తీర్పు అమలు చేయాలని, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, బెల్లడిల్లా మైన్స్ ఐరన్ ఓర్ కేటాయించాలని ఇచ్చిన కోర్టుతీర్పును అమలు చేయకపోతే కోర్టుధిక్కరణ కేసులు నమోదయ్యాయన్నారు. తెలుగువారి ఆత్మగౌరవ పోరాటానికి చిహ్నంగా పోరాడి, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు. ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు దివ్యాంగులకు కల్పించే సామాజిక రిజర్వేషన్లు అమలు కాకపోగా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కావన్నారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ విశాఖ జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి, మాట్లాడుతూ 8000వేలకు పైగా నిర్వాసితులు తమ సర్వం పోగొట్టుకొని, ఉపాధి లేక అల్లాడిపోతున్నారని వారి సమస్యలు పరిష్కారం కావాలంటే స్టీల్ ప్లాంట్ ప్రభుత్వరంగంలోనే కొనసాగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కె.బాలనాగమ్మ, ప్రధాన కార్యదర్శి రోహిణి కోశాధికారి ఎల్.వరలక్ష్మి సభ్యులు నాగమణి, జయ, కొండమ్మ, లక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా బంగారమ్మ తల్లి వారాలు



**సాలూరు, జూన్ 28, మేజర్‌న్యూస్:** కర్రవలస గ్రామ దేవత బంగారమ్మ తల్లి వారాలు శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు పురవీధులలో అమ్మవారి ఘటాలు, వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామములో భక్తులు ఊరు బయట ఉన్న బంగారమ్మ తల్లి వనము వద్దకు భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమానికి ఆలయ ప్రథమ పూజారి లాగేటి చంద్ర అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరము అమ్మవారికి పసుపు కుంకాలు మొక్కలు భక్తులు చెల్లించారు గ్రామ పెద్ద ప తిరుపతిరావు రౌతు దండి కొండలరావు మర్రి ఉమామహేశ్వరరావు గ్రామ పెద్దలు రౌతు తిరుపతిరావు ఉప సర్పంచ్ గంటా భాస్కరరావు జనసేన మండల కన్వీనర్ గ్రామ యువ నాయకుడు జి జగదీశ్వర్ రావు యువకులు వినోద కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు యూత్ ఆధ్వర్యంలో జనసేన కుర్రవాళు ళ వారాలు ఘనంగా నిర్వహించారు.

# పింఛన్లపై అధికారులు, నియోజవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం



**భీమునిపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం భీమిలి కార్యాలయంలో పింఛన్లపై అధికారులు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయబోయే పెన్షన్ విధానాలపై ప్రభుత్వ విడుదల చేసిన గైడ్లైన్స్ పై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు, ఆర్డీవో భాస్కర్ రెడ్డి, భీమిలి ఆనందపురం పద్మనాభం మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, భీమిలి, మధురవాడ సింహాచలం జోనల్ కమిషనర్లు, సచివాలయముల సిబ్బంది, నియోజవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ అంబేద్కర్

### పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశం



**విజయనగరం బ్యూరో, జూన్ 28, మేజర్‌న్యూస్:** స్థానికంగా ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శుక్రవారం తనిఖీ చేశారు. సిసి కెమేరాలు, గొడౌన్లకు వేసిన తాళాలు, సీళ్లను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.

**వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలి**

ఈవిఎం గోదాములకు ఇరువైపులా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఇంజనీరింగ్, మున్సిపల్ అధికారులను కలెక్టర్ అంబేద్కర్ ఆదేశించారు. ఇరువైపులా చెరువుల్లా మారిన పల్లపు ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. ఆ నీరు బయటకు పోయే మార్గాలపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాలను మట్టితో కప్పివేయాలని, నీరు పోవడానికి పైప్‌లైన్లు వేయాలని, లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. దీనిపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్, ఇరిగేషన్ ఇఇ ఎం.సీతారామనాయుడు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, ఎలక్షన్ సూపరింటిండెంట్ ప్రభాకర్, తాశిల్దార్ రామరాజు, డిప్యుటీ తాశిల్దార్ మూర్తి, రాజకీయ పార్టీల ప్రతినిధులు సముద్రాల రామారావు, రేగాన శ్రీనివాసరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



**విజయనగరం బ్యూరో, జూన్ 28, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణచక్రవర్తిని, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానంలోని ఆయన ఛాంబర్‌లో కలిసి, పూలగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొద్దిసేపు జిల్లాకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ కూడా కలెక్టర్ వెంట ఉన్నారు.

### అంతర్జాతీయ వ్యవసాయ గణన పేజ్ టూపై

## వీఆర్వోలకు శిక్షణ తరగతులు

### తహసిల్దార్ : జె ఈశ్వరమ్మ



**కే.కోటపాడు, జూన్ 28, మేజర్‌న్యూస్:** 11వ అంతర్జాతీయ వ్యవసాయ గణన పేజ్ టు పై శుక్రవారం ఉదయం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని విఆర్వోలు అందరికీ శిక్షణా తరగతులు నిర్వహించామని తాసిల్దార్ జె. ఈశ్వరమ్మ చెప్పారు. ఈ సందర్భంగా ఆమె వీఆర్వోలు అందరికీ పేజ్ 2 లో 2021-2022 కాలములో సాగు చేసినటువంటి వ్యవసాయ సాగు పంటలు మరియు వ్యవసాయ విస్తీర్ణంలు నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉప తహశీల్దార్ రమేష్ బాబు, సహాయ గణాంకాధికారి రమాదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.జానకి, మండలములో అందరు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌నీ కలిసిన ఏపియూ డబ్ల్యూ జే ప్రతినిదులు



**విజయనగరం టౌన్, జూన్ 28, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ డా. బి.అర్ అంబేద్కర్ నీ ఏపియూ డబ్ల్యూజె ప్రతినిదులు కలిశారు. ఈ సందర్బంగా కలక్టర్ కు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు . అలాగే జర్నలిస్టుల సమస్యల ఆయనకు వివరించారు. జర్నలిస్టుల కు అన్నివిధాల సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి. ఎస్.ఎస్. వి ప్రసాద్ , ఎలి శెట్టి సురేష్, అల్లు సూరి బాబు, ఎం ఎస్ ఎన్ రాజు, పి.అప్పారావు, లక్ష్మణ్ రావు, బి. డేవిడ్ రాజు, వై ఎస్ పంతులు, పి.శ్రీనివాస రావు, శర్మ, నాగరాజు, జి. త్రినాథ్, నాగేంద్ర ప్రసాద్, ప్రతాప్, సింగ్, దివాకర్, సిరాపు శ్రీను,మంత్రిప్రగడ రవికుమార్ తదిరులు పాల్గొన్నారు.

### ఖరీఫ్ పంట కాలానికి

## ప్రతి ఎకరాకు సాగునీరు

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట/పోలాకి, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ పంటకు ప్రతి ఎకరా కు సాగునీరు అందిం చేందుకు కార్యాచ రణతో ముందుకు సాగుతున్నామని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి మండలం బొద్దాం జంక్షన్ నుండి దండు లక్ష్మీపురం జంక్షన్ వరకు 18 ఆర్ కాలువ పూడిక తీత పనులను కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగునీటి కాలువలు మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతను ఇస్తుందని,రైతు సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. చిట్టచివరి భూములకు సైతం సాగునీరు అందేలాగా చర్యలు తీసుకోవాలని సాగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని,గుర్రపు డెక్క , పూడికతీత పనులు, మరమ్మత్తు పనులు అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తమ్మినేని భూషణ్ రావు , లుకలాపు రాంబాబు, డోల ప్రసాద్, కరుకోల దుష్యంత్, గొర్లె ఎర్రయ్య పాలిన ప్రసాద్,చింతు కర్రెన్న, బెవర సింహాద్రి, అన్నాజీరావు, మురళి వంశధార డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పార్వతీపురం రూరల్, జూన్ 28, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) టి. జగన్మోహన్ రావు అన్నారు. దోకిశీల పిహెచ్సి, గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.పిహెచ్సిలో ల్యాబ్ రికార్డులను తనిఖీ చేసి, నమోదైన జ్వరాలు,అందులో మలేరియగా గుర్తించినవి, వారియొక్క ప్రస్తుత ఆరోగ్య స్థితి తదితర వివరాలపై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన రక్త పూతలను సత్వరమే పరీక్షలు జరపాలని,జ్వరాలు ఎక్కువగా నమోదు అవుతున్న గ్రామాల్లో సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం డిఎంఓ హాస్టల్ లో విద్యార్థులతో మాట్లాడి ఎవరికైనా జ్వరాలు,ఇతర ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సిక్ రూమ్ ను తనిఖీ చేసి నిర్వహణ సరిగా ఉండాలని,సిక్ రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలని వార్డెన్ కి సూచించారు.విద్యార్థులకు వైద్య సిబ్బంది అక్కడ నిర్వహిస్తున్న హిమోగ్లోబిన్ పరీక్షలను పరిశీలించి రక్తహీనత గా గుర్తించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా ఐశ్వర్య,ఏఎమ్ఓ సూర్యనారాయణ,జిల్లా కీటకజనిత వ్యాధుల కన్సల్టెంట్ రామచంద్రుడు, ఈఓ తిరుపతిరావు,సూపర్వైజర్ కృష్ణం రాజు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెట్కో పేరుతో దోచుకున్నారు

### ఎమ్మెల్యే బోనెల



**పార్వతీపురం రూరల్, జూన్ 28, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం టెట్కో నెపంతో కోట్ల రూపాయల్లో అవినీతి చేశారని స్థానిక ఎమ్మెల్యే బోనాల విజయ్ చంద్ర ఆరోపించారు. మండలంలోని అడ్డాపు సేల గ్రామం వద్ద అప్పటి ప్రభుత్వం నిర్మించే తలపెట్టిన టిట్కో గృహ సముదాయలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఎంతో దోచుకున్నారని ఎన్డీఏ ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆరోపించాడు . రాష్ట్రంలో లేఔట్లు పేరుతో జగన్మో ప్రభుత్వం తో పాటు నాయకులు కార్యకర్తలు అప్పనంగా స్థలాలు సంపాదించుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2014లో గృహాల మంజూరు జరిగిందని , గత ప్రభుత్వ పాలలో చేసింది ఏమీ లేకపోయినా అప్పటికే రంగులు వేసి హంగామా చేశారని విమర్శించారు. ప్రతి పేదవానికి సొంత ఇంటి కల ఉంటుందని అన్నారు తెలుగుదేశం పార్టీ ఆ బాధ్యతను తీసుకొని ప్రతి పేదవాని సొంతింటి కల సహకారం అయ్యేలా ముందుకు వెళ్తామన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గృహాల మంజూరు చేసిన లబ్ధిదారులు ఎవరు ప్రస్తుతం ఇక్కడ లేరని తెదేపా ప్రభుత్వం మంజూరు చేసిన వారిని తప్పించివైకాపా నాయకులు ఇష్టారాజ్యంగా కొంతమందికి మంజూరు అసలైన పేదలకు అన్యాయం చేశారన్నారు. టిడిపి ఇల్లు మంజూరు చేసినప్పుడు తమ సొంతింటి కల నెరవేరుతుందని చాలామంది తాళిబొట్టులు తాకట్టు పెట్టి, మరి కొంతమంది అప్పులు చేసి 50 వేలు, 25 వేలు చొప్పున పురపాలక శాఖ కి జమ చేశారన్నారు ఆ కట్టిన డబ్బులు నేటికి ఇవ్వలేదని అలాగని ఇల్లు కూడా మంజూరు చేయలేదని పేదలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి అసలైన పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, బార్నాల సీతారాం, కోరాడ నారాయణరావు, గుండ్రెడ్డి రవికుమార్,కోలా మధు, మరియు టిడిపి, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జేసీఐ శ్రీకాకుళం మెయిన్ సేవలు అమూల్యం

### - రక్తదాన శిబిరంలో కూన.అనిల్‌కు అభినందనలు
### - ప్రముఖ వైద్యులు డా.బొడ్డేపల్లి, డా. సింధూర



**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** జేసీఐ శ్రీకాకుళం మెయిన్ సేవలు అమూల్యమని, ప్రముఖ వవైద్యులు డా. బొడ్డేపల్లి సురేష్ శుక్రవారం విద్యాధరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో ముఖ్య అతిధిగా పాల్గొని అన్నారు. వ్యవస్థాపక అధ్యక్ష్యులు జామి. బీమా శంకర్ ఆధ్వర్యంలో కూన.అనిల్ కుమార్, తమ సభ్యుల సహకారంతో నిరంతర సేవలు, నిస్వార్ధంగా చేస్తూ, సమాజానికి, ప్రజానీకానికి ఉపయోగపడే కార్యక్రమాలను చ్చేయ్యటం హర్షణీయమన్నారు. అలాగే ఈ రోజు తలపెట్టిన రక్తదాన శిబిరంలో ఎక్కువ శాతం మహిళలున్నారని, అందుకు గర్వంగా ఉందన్నారు. డా. సింధూర మాట్లాడుతూ నగరంలో రక్త కొరత ఉందని తెలుసుకొని న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు సహకారంతో ఈ రోజు నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని ఇందులో నేను కూడ బాగమవ్వటం ఆనందంగా ఉందన్నారు. యువత వీరినిస్ఫూర్తిగా తీసుకొని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ రక్తపు సిరాను అందించి ప్రాణాలు నిలపటంలో బాగసొమ్యులవ్వాలన్నారు. ఈ సందర్భంగా జామి బీమ శంకర్ తో పాటు, ముఖ్య అతిధులు, రక్తదాతలను, కార్యక్రమ నిర్వాహకులు జేసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్ష్యులు కూన. అనిల్ కుమార్, జేసిఐ సన్ రైజర్స్ ఉపాధ్యక్ష్యులు సింగూరు. ప్రవీణ్ కుమార్ లను దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ బి. మధు ,టి. మణికంఠ, ఆర్. శ్రీనివాసరావు, ఎం. పోషక్ కుమార్ (బాలాజీ ), కె. జైకృష్ణ, జేసిఐ సన్ రైజర్స్ సభ్యులు, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు యాజమాన్యం, రక్తదాతలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి తనదైన శైలిలో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే

### ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



**నరసన్నపేట, జూన్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులుగా రెండవసారి అఖండ మెజారిటీతో గెలుపొందిన బగ్గు రమణమూర్తి. తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తూ కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గతప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన వంశధార కాలువల పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు వంశధార అధికారులతో కాలువలనుచుట్టుముడుతున్నారు. స్వయంగా కాలువలను పరిశీలించి రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలను అధికారులతో చర్చించి కార్యాచరణగావిస్తూ నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు తన ప్రయత్నాన్ని మొదలుపెట్టారు. గత ఐదు సంవత్సరాలుగా వంశధార కాలువలలో కనీసం పూడిక తీత పనులు చేపట్టకపోవడంతో కాలువల నిండా చెత్త, గుర్రపుడెక్క నిండిపోయి నీటి సరఫరా నడుకోవడంతో శివారు ప్రాంతాలకు సాగునీరు అందక రైతులు గత సంవత్సరం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండిన పంట వల్ల నష్టపోయిన రైతులు ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన ప్రస్తుత ఎమ్మెల్యే రమణమూర్తి ఈ ఖరీఫ్ పంట కాలంలో అటువంటి పరిస్థితులు ఏర్పడకుండా శాసనసభ్యులుగా ఎన్నికైన మరుక్షణం నుంచి రైతు సంక్షేమానికి అవసరమైన చర్యలుప్రారంభించారు. విత్తన సరఫరాలో గాని, ఎరువులు క్రిమిసంహారక మందులు సరఫరా నాణ్యత విషయంలో రాజీ పడకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు . నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో వంశధార కాలువ పనులను స్వయం పర్యవేక్షణలో యుద్ధ ప్రాతిపదికన నిర్వహించేందుకు కార్యాచరణతో ముందుకు సాగుతుండడంతో నియోజకవర్గ రైతుల కళ్ళల్లో ఆనందోత్సాహాలు కనిపిస్తున్నాయి. శాసనసభ్యులు స్వయంగా వంశధార కాలువల వెంబడి పర్యటిస్తూ పనులు నిర్వహించడం పట్ల రైతులందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# గౌరవంగా పదవీ విరమణ పొందడం అదృష్టం

### పైడి వెంకటరమణ పదవీ విరమణ సభలో గొండు శంకర్



**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో అంకితభావం.. తాను చేసే పనిలో నిబద్ధతతో ఎంతో మంది ఆప్తులను సంపాదించుకున్న పైడి వెంకటరమణ ఈరోజు నగరంలోని ఎంతోమంది ప్రముఖుల మధ్య గౌరవంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి అధ్యక్షతన శుక్రవారం బాపూజీ కళా మందిర్ లో ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పని చేసే వారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని, ఆ వరుసలో వెంకటరమణది మొదటి స్థానమని చెప్పారు. విధుల్లో చేరిన నాటి నుంచి అలుపెరగకుండా పనిచేసే వారికి ఏదో ఒక రోజు పదవీ విరమణ తప్పనిసరని అన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు సిబ్బంది వెంకటరమణ దంపతులకు సాలువలు జ్ఞాపికలు పూల బొకేలతో సత్కరించారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా తన వెన్నంటే నిలిచిన మిత్రులు శ్రేయోభిలాషులు తోటి ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తన ఉద్యోగ జీవితంలో పదిసార్లు ఉత్తమ అధికారిగా కలెక్టర్లు, మంత్రుల చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం మరపురాని క్షణాలుగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి పప్పల జగన్నాథం, మామిడి శ్రీకాంత్, డాక్టర్ ముద్దాడ చిన్నబాబు, జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఐపిఆర్ ఓ కే చెన్నకేశవరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, ఎపిఎన్జిఓ రాష్ట్ర సంఘ అధ్యక్షులు సాయిరాం, రాష్ట్ర మాస్ మీడియా ప్రెసిడెంట్ సి హెచ్ నాగేశ్వరావు, తెలంగాణ రాష్ట్ర మాస్ మీడియా ప్రెసిడెంట్ ఎ.ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార పదార్థాలకు లైసెన్స్ కలిగి ఉండాలి



**పార్వతీపురం, జూన్ 28, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకులు, హోటల్, మిఠాయి తయారీదారులు అందరూ విధిగా లైసెన్స్ లు కలిగి ఉండాలని ఆహార నియంత్రణ అధికారి శ్రీమతి ఎస్. ఈశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు కు లోబడి తప్పని సరిగా లైసెన్స్ ను కలిగి ఉండాలని లేని యెడల ఆహార భద్రతా చట్టం 2006 ను అనుసరించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ఆహార భద్రత కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా లో మిఠాయి దుకాణాలు, హెటల్ లలో తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. ఆహార పదార్థాలకు లైసెన్స్ లేని యెడల ఐదు లక్షల రూపాయలు /ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. పరిశుభ్రత పాటించని మిఠాయి దుకాణాలు, హెటల్ ల నిర్వాహకుల ఆహార భద్రత లైసెన్స్ లు రద్దు చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన

## దేశం పార్టీ రాయవరపు చంద్రశేఖర్



**విజయనగరం కలెక్టరేట్, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఏపీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పదవీ ప్రమాణ స్వీకారమహోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ శుక్రవారం పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ అధినేత, నవ్యాంధ్ర సృష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఆంధ్రరాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివా సరావు ప్రమాణస్వీకారం మహోత్సవం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుకి రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రివర్యులు, యువనేత శ్రీ నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి కలిసి కృషి చేద్దామని పేర్కొన్నారు.

### పల్లా శ్రీనివాస్‌కి శభాకాంక్షలు తెలియజేసిన

## ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**విజయనగరం కలెక్టరేట్, జూన్ 28, మేజర్‌న్యూస్:** అమరావతిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో లితెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శుక్రవారం పాల్గొన్నారు. రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్. అనంతరం పల్లా శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### లక్కవరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో

## నేటి నుంచి చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాలు



**చోడవరం, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ లక్కవరం లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ భూపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 29 శనివారం( నేడు) నుంచి జూలై 2 మంగళవారం వరకు 14వ చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరపనున్న ట్లు చైర్మన్, కమిటీ సభ్యులు తెలిపారు. బృందావన సత్యనారాయణ చార్యులు, పీసపాటి శ్రీనివాసాచా ర్యులు, బృందావనం ఉదయ్ కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో 29 సాయంత్రం 6 గంటలకు విశ్వక్సేన ఆరాధన తో ప్రారంభమై, 30 ఉదయం పంచామృతాలతో అష్టోత్తర శత కలశాభిషేకం,1 వ తేదీ సోమ వారం ఎదురు సన్నాహక ఉత్సవం, శ్రీ లక్ష్మీ భూపతి వెంకటేశ్వర స్వామి శ్రీనివా స కళ్యాణం అన్న ప్రసాద వితరణ ఉంటాయని,2 వ తేదీ మంగళవారం చక్ర స్నానం, పుష్పయాగం, పండిత ఆశీర్వచనాలు ఉంటాయని తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే దంపతులు 516 రూపాయలు చెల్లించి రసీదు తీసుకోవాలని,, వారి వారి గోత్రనామాలతో అర్చన చేయడంతో పాటు శేష వస్త్రం, ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని, భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా అన్ని చర్యలు

### నగరపాలక సంస్థ సహాయ కమిషనర్



**విజయనగరం టౌన్, జూన్ 28, మేజర్‌న్యూస్:** నగరంలో జూలై 1వతేదీన పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టామని నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ పించన్ల పంపిణీ 1 వ తేదీనే పూర్తి చేయాలని, ఎక్కడైనా మిగిలి ఉంటె 2 వ తేదీ నాటికి శత శాతం పంపిణీ జరిగేలా చూడాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించామన్నారు. పించన్ పంపిణీ కేవలం ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే చేయాలని తాత్కాలిక ఉద్యోగులు పాల్గొనరాదని స్పష్టం చేసారు. ఇందుకోసం వెంటనే క్లస్టర్ వారీగా సిబ్బంది మాపింగ్ చేసామని, 50 నుండి 60 మందిని ఒక క్లస్టర్ లో చేర్చామని చెప్పారు.మొత్తం పించన్ దారులు 23,303 మంది కాగా 16 కోట్ల 36 వేల రూపాయల మేర అందించనున్నట్లు చెప్పారు.

## విప్రోకు కాకినాడ ఆదిత్య విద్యార్థులు ఎంపిక

**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగరంలో కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలో ప్రతిభ చాటారు. ప్రముఖ ఐటీ సంస్థ విప్రో టెక్నాలజీస్ కు 18 విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. వి వేణుగోపాల్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఇప్పటివరకు 269 మంది తమ కళాశాల విద్యార్థులు వివిధ సంస్థలకు ఎంపిక చేయాలని వివరించారు. కొత్తగా ఎంపికైన వారికి రూ 2.95 లక్షల వార్షిక వేతనం ప్యాకేజీ లభిస్తుంది అన్నారు. కళాశాల సెక్రటరీ సుగుణ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ ఇస్తున్నామన్నారు. అకాడమిక్ డైరెక్టర్ బి. వి .ఎల్ నాయుడు మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళిక ద్వారా విద్యార్థులకు అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లీష్, కోడింగ్ అంశాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు కళాశాల డైరెక్టర్ బి. ఎస్ .చక్రవర్తి వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి సుబ్రహ్మణ్యం, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆర్. రాజు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని శోభారాణి

**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని శోభారాణ తెలిపారు. బలగ సెక్టార్ లోని సాన వీధి ఒకటి రెండు అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి వర్షాకాలంలో ప్రభల్లే వ్యాధులపై వివరించారు. ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వ ఉంచరాదని నీటి నిల్వ వల్ల దోమలు ఎక్కువగా ప్రభలే అవకాశం ఉందన్నారు వేడి వడి ఆహార పదార్థాలు తీసుకోవాలని మరిగించి నీటిని తాగాలని సూచించారు. అలాగే ఆహార పదార్థాలపై మూతలను ఉంచాలని దయేరియా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యశోద హెచ్ వి బి లక్ష్మి ,ఏఎన్ఎం సూర్యం ,అంగన్వాడీ టీచర్లు ఆర్ లక్ష్మి, బి ఇందిరా, ఆశా కార్యకర్తలు శిరీష ,రామలక్ష్మి పాల్గొన్నారు.

### ఆదివారం విద్యుత్తు బిల్లులు

# కార్యాలయంలో చెల్లించవచ్చును

### ఏపీ ఈపీడీసీఎల్ డి ఈ రామకృష్ణ



**నర్సీపట్నం అర్బన్, జూన్ 28, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఏపీ ఈపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ వనియోగదారుల సౌకర్యార్థము ప్రభుత్వం ఆదివారం తమ కార్యాలయాలలో విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని తెలియజేశారు. విద్యుత్ శాఖ విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ పరిధిలో వున్న అన్ని కలెక్షన్ కౌంటర్లు తేది 30.06.2024 అనగా ఆదివారం నాడు పని చేస్తాయి అని తెలియ పరచడం అయినది. విద్యుత్ వినియోగదారులు తమ తమ విద్యుత్ బిల్లులను ఆదివారం నాడు కూడా మా యొక్క విద్యుత్ రెవెన్యూ కార్యాలయం నందు, ఉప విద్యుత్ రెవెన్యూ కార్యాలయం లందు, రాజీవ్ ఇ.పి.డి.సి.యల్ కౌంటర్ల నందు నగరంలో గల అన్ని ఈ-సేవ మరియు మీసేవ కౌంటర్ల నందును చెల్లించుకోవచును. అదే విధముగా భీం యాప్, పే.టి.యం, గూగుల్ పే, ఫోన్ పే మొదలైన ఆన్ లైన్ విధానాల ద్వారా కూడా వినియోగదారులు తమ సమయం వృధా కాకుండా ఇంటి వద్దనుండే చెల్లించవచ్చునని విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా డి ఇ .రామకృష్ణ తెలియజేశారు.

# అధికారుల మొద్దు నిద్ర

### ప్రభుత్వం మారినా.. మారని అధికారుల తీరు..



**మునగపాక, జూన్ 28, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువు తీరిన అధికారులు మాత్రం ఇంకా పాత ప్రభుత్వ పాలన మూడ్ లోనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామ పంచాయతీ లో పాత ముఖ్యమంత్రి ఫొటోలు, వైసీపీ ప్రభుత్వ పేరుతో ఉన్న సంక్షేమ పథకాల ఆనవాళు లేకుండా నూతన ప్రభుత్వం కు విధేయత చాటారు. కానీ మునగపాక మండలం లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనినిస్తున్నాయి. చాలా పంచాయతీలలో వైసీపీ ప్రభుత్వ ప్రచారాలకు సంబంధించిన సామగ్రి కనిపిస్తుంది. నాగులాపల్లి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం చూస్తే వైసీపీ ప్రభుత్వ ప్రచార సామగ్రి గోడకు వేలాడుతూ కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఫొటోలు కనిపించలేదు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా మాకింకా అధికారుల నుంచి ఆదేశాలు రాలేదని, కనుక తొలగించలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీనిపై ఎంపీడీవో మన్మధరావును వివరణ కోరగా పాత ప్రభుత్వ ఆనవాళ్లను తొలగించాలని ఆదేశాలు అన్ని పంచాయతీ కార్యదర్శులకు పంపామని చెప్పారు. అంటే వీరికి కొత్త ప్రభుత్వంపై కానీ, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పై కానీ గౌరవం లేదని వీరి చర్యల ద్వారా తెలుస్తోంది. ఎంపీడీవో ఆదేశాలు జారీ చేస్తే మరి కార్యదర్శి ఎందుకు అమలు చేయలేదు ? గ్రామంలో ఉన్న తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు ఏం చేస్తున్నట్లు ? దీనిపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## స్టేట్ రైఫిల్ షూటింగ్ పోటీలో చోడవరం విద్యార్థి నల్లమిల్లి సుందర రామారెడ్డికి గోల్డ్ మెడల్



**చోడవరం, జూన్ 28, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణానికి చెందిన నల్లమిల్లి గవిరెడ్డి శ్రీ లక్ష్మి దంపతుల కుమారుడు నల్లమిల్లి శ్రీ సుందర రామారెడ్డి స్టేట్ రైఫిల్ షూటింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించాడు. హైదరాబాదులో ఈనెల 21 నుండి 28 వరకు జరిగిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్షిప్ కాంపిటేషన్ 2024 పోటీల్లో రామారెడ్డి తన సత్తా చాటాడు. పిస్టోల్ చాంపియన్షిప్ కాంపిటీషన్ మెన్ ఇండివిడ్యువల్ 14 సంవత్సరాల క్యాటగిరిలో నల్లమిల్లి శ్రీ సుందర రామారెడ్డి 400కు 371 పాయింట్లుతో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. కోచ్ రామ్మోహన్ సారధ్యంలో ఈ ఘనతను సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు గవిరెడ్డి, శ్రీ లక్ష్మి, సోదరులు సూర్య రాఘవరెడ్డి, స్థానికులు పలువురు రామారెడ్డి ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## రిటైర్డ్ వీఆర్వో త్రినాధ నాయుడు ఆకస్మిక మృతి

### ఎమ్మెల్యే బండారు పరామర్శ



**దేవరాపల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్వో ఆవుగడ్డ వెంకట త్రినాధ నాయుడు (72) గురువారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంగా తిరుగుతూ ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఈయనకు భార్య ఆదిలక్ష్మి తో పాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శుక్రవారం మారేపల్లి గ్రామానికి వచ్చి త్రినాధ్ నాయుడు మృతదేహం పై పూలమాల ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బండారు ఓదార్చారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు పరామర్శించారు.

# గురుకులంలో రాత పరీక్ష

### 135 మంది హాజరు



**దేవరాపల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో బాలురు 2024 -2025 విద్యా సంవత్సరం గాను ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగులు సీట్లు భర్తీకి శుక్రవారం రాత పరీక్ష నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. రవీంద్రనాథ్ తెలిపారు. ఈ రాత పరీక్షలో ఆరవ తరగతి 69 మంది, ఏడవ తరగతి 26 మంది, ఎనిమిదో తరగతి 25 మంది, 9వ తరగతి 15 మంది రాత పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ గురుకుల పరీక్షకు 193 మంది దరఖాస్తు చేసుకోగా 135 మంది హాజరయ్యారన్నారు. ఈ రాత పరీక్ష వైస్ ప్రిన్సిపాల్, పి. రఘు, కమిటీ మెంబర్స్ ఎం. శ్రీనివాసరావు, బి. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు.

### నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి

# ఎన్టీ ఆర్ స్టేడియంలో పౌర సన్మాన విజయోత్సవం

### స్వాగత ఏర్పాటు చేస్తున్న టిడిపి శ్రేణులు

### ఉత్తరాంధ్ర నుంచి శాసనసభ్యులు, మంత్రులు హాజరు



**నర్సీపట్నం అర్బన్, జూన్ 28, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సాయంత్రం ఐదు గంటలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడకు పౌర సన్మానం చేయడానికి భారీ ఏర్పాట్లను చేశారు. మాకవరపాలెం మండలం సెట్టిపాలెం నుంచి భారీ ర్యాలీతో ఆయనకు స్వాగతం సన్నాహాలు చేస్తున్నారు. నర్సీపట్నం శ్రీ కృష్ణ ప్యాలెస అధినేత జీవి బంగార్రాజు ఆధ్వర్యంలో కృష్ణా ప్యాలస్ వద్ద సన్మాన కార్యక్రమం నిర్వహిస్తారు అనంతరం అక్కడనుండి ఎన్టీఆర్ స్టేడియం కు చేరుకొని ప్రజల తరఫున పౌర సన్మానం చేయడానికి అభిమానులు కార్యకర్తలు నాయకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. వివరాల ప్రకారం ఆయన నేడు ఉదయం ఆయన నివాసం ఉంటున్న విజయవాడ నుంచి ఏడు ముప్పై నిమిషాలకు బయలుదేరి 8.15 నిమిషాలకు గన్నవరం ఎయిర్పోర్ట్ కి చేరుకుంటారు. అక్కడి నుండి బయలుదేరి కరెక్ట్‌గా 10 గంటలకు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కి చేరుకుంటారు. విశాఖలో దశపల్ల హొటల్లో అధికారులతో సమీక్ష మరియు ఇతర కార్యక్రమాలులో పాల్గొంటారు. తరలివచ్చిన అభిమానులతో పరామర్శిస్తారు. ఆ కార్యక్రమం అనంతరం. లంచ్ చేసి ఒంటిగంట సమయంలో అనకాపల్లి నుండి బయలుదేరుతారు. అక్కడ అనకాపల్లి లో ఉన్న శ్రీ నూకాలమ్మ తల్లి ని దర్శనం చేసుకుని. అక్కడ కొంత సమయం గడిపి. రెండు గంటల 15 నిమిషాలకు నుండి మూడు గంటల 15 నిమిషాల వరకు అమ్మవారి సేవలో గడిపి అక్కడి నుండి నర్సీపట్నం బయలుదేరుతారు. బై రోడ్ లో ఊరేగింపుగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకుని. నియోజకవర్గంలో ఉన్న మొట్టమొదట మాకవరపాలెం మండలం చెట్టుపాలెం గ్రామం చేరుకుని అక్కడ నుండి తన అనుచరులు అభిమానులు శ్రేయోభిలాషులతో కార్యకర్తలతో కూడిన విజయోత్సవ ర్యాలీతో నర్సీపట్నం చేరుకొని శ్రీ కృష్ణా ప్యాలెస్ అధినేత బంగారు రాజు గారు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో పాల్గొని 5 గంటలకు నర్సీపట్నంలో ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో విజయోత్సవ సభ ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ప్రజలు ఏర్పాటు చేసిన పౌర సన్మాన విజయోత్సవ సభ కార్యక్రమంలో పాల్గొంటారు.

## భీమిలి మండల శాఖ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం



**భీమునిపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (257), భీమునిపట్టణం మండల శాఖ కార్యవర్గ సమావేశం మండల శాఖ అధ్యక్షులు కె .సన్యాసి నాయుడు అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించడమైనది. ఈ సమావేశానికి ఎ పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్. కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి .రామకృష్ణా రావు ముఖ్య అతిధులుగా హజరైనారు. ఎ పి టి ఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఈ .మహాలక్ష్మీ నాయుడు, జిల్లా కార్యదర్శి పి . శ్రీనివాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు డి . దాలయ్య బాబు, ఇతర మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పై ఈ సమావేశంలో చర్చించడమైనది. ప్రభుత్వ విద్యారంగానికి గొడ్డలి పెట్టువంటి జి.ఓ. ఎమ్ ఎస్. నెం.117 ను రద్దుపరచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులుకు మాత్రమే తల్లికి వందనం వర్తింపచేయాలని, మాతృభాష కి ప్రాధాన్యత ఇస్తూ ఉన్నత పాఠశాలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను సమాంతరంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఐదు సంవత్సరాలునిండిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

**ఆనందపురం, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఆనందపురం గ్రామంలో "విద్యా ప్రవేశం" కార్యక్రమంలో భాగంగా ఆనందపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం జూన్ 24 నుంచి జూలై 25వ తేదీ వరకు నిర్వహించి గ్రామంలో 5 సం"లు నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ గంగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ ప్రాథమిక పాఠశాలలో చేరి ఉన్నత చదువులు చదువుకోవాలని, విద్యార్థులు తమ తోటి పిల్లలకు పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలియజేసి ప్రాథమిక పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిలు కె .సుబ్బలక్ష్మి, యు.ఉదయ రాణి ,జి.ఏ. ప్రవీణ కుమారి, బి.వరలక్ష్మి, సి.ఆర్.పి లు షిణగం శివాజీ, బంటుపల్లి. గౌరీ శంకర్రావు, గొంతిన శివాజీ, బంక. దుర్గ, పాలవలస వెంకట్రావు, సహిత విద్య ఉపాధ్యా యులు కలమట. శ్రీనివాసరావు, ఐ.నాగమణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రాయితీతో కూడిన వరి విత్తనాలు పంపిణీ



**పరవాడ, జూన్ 28, మేజర్‌న్యూస్:** స్థానికమండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో, పరవాడ గ్రామంలో ఏమోచంద్రావతి ఆధ్వర్యంలో ప్రభుత్వ రాయితీతో వరి విత్తనాలు రైతులకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ గ్రామ తేదేపా సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టర్ , మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చిన అక్కునాయుడు, తెదేపా మండల కార్య నిర్వాహక కార్యదర్శి పైలా బుజ్జి, వర్రి చంద్రశేఖర్, పైలా అప్పలనాయుడు ( 10 వ వార్డ్ మెంబర్ ) రైతులు పైలా రామస్వామి అప్పారావు, పైలా అప్పారావు మరియు వ్యవసాయ ఏ ఏ ఓలు సంజీవరావు, మూర్తి, వ్యవసాయ కార్యాలయ సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుజాత కుమారి పదవి విరమణ వేడుకలు



**భీమునిపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** మున్సిపల్ హై స్కూల్ 18వ వార్డు భీమునిపట్నం నందు పనిచేయుచున్న సత్యాల సుజాత కుమారి, స్కూల్ అసిస్టెంట్ ( సోషల్) పదవి విరమణ మహోత్సవం ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడినది. ఎమ్మెల్సీ రఘు వర్మ ఈ కార్యక్రమం నకు హాజరై సుజాత మేడం సేవలను కొనియాడారు. ఏబీ చర్చ్ ఫాదర్ , సెక్రటరీ లివింగ్స్టన్, మైలపల్లి లక్ష్మణరావు, ముత్యాలరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు దత్తి ఈశ్వరరావు, అవనాపు అప్పలనాయుడు, ఆనందరావు హాజరై ఆమె విద్యార్థుల కు అందించిన సేవలను ప్రశంసించినారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు చెట్టి సింహాచలం పాఠశాల ఉపాధ్యాయులు సుజాత గారికి గోల్డ్ రింగ్ బహూకరించారు. భీమిలి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అనేకమంది హాజరై సుజాత కుమారి విద్యార్థులకు అందించిన విద్యా విధానాన్ని కొనియాడి ఆమెను సత్కరించినారు. పాఠశాల ఉపాధ్యాయులు నయీమ్ అన్సారి, అల్లాడ శ్రీని వాసరావు వెంకట్రావు రామకృష్ణ అశోక్ కేటీవి లక్ష్మి లావణ్య మేడం మొదలైన వా రు సుజాత కుమారి మేడంను, ఆమె భర్త గారైన ఈశ్వరరావుని ఘనంగా సత్కరించారు.

## సేవకు ఎప్పుడు మీము సిద్ధం ఓఎస్‌జి ఫౌండేషన్, ఎఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**ఆనందపురం, జూన్ 28, మేజర్ న్యూస్:** భీమిలి నియోజకవర్గం నేర్ల వలస కాలనీ లో మాదాబత్తుల విజయలక్ష్మి అనే మహిళ ఇంటి పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించేవారు వీరికి ఒక తల్లి ఉండగా ఆమె మరణించిన తర్వాత మతి చెల్లించి భీమిలి పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడ భిక్షాటన చేసుకుంటూ నిలువలు నీడ లేకుండా జీవనం సాగిస్తూ ఉండేది కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఎటు వెళ్లలేక ఒక నిర్మానుష ప్రదేశంలో పాడుబడ్డ సలార్ కింద ఉంటూ కాలం గడపసాగింది అయితే గొర్రెపల్లి సన్యాసినాయుడు అనే వ్యక్తి ఓ ఎస్ జి ఫౌండేషన్ ఏఎస్ ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు శివ దళాయి గుండాసు అరవింద్ నేరాళ్ళ తేజ విషయం చెప్పి ఏదైనా హాస్పటల్ నందు చికిత్స చేయమని కోరడంతో విషయం తెలుసుకున్న సభ్యులు మాదాబత్తుల విజయలక్ష్మి దగ్గరికి వెళ్లి తనను భీమిలి ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించి ఈసీజీ మరియు అత్యవసర చికిత్స చేయించగా గుండె సంబంధిత మరియు కిడ్నీకి సంబంధించి సమస్యలతో ఆమె బాధపడుతున్నది మెరుగైన వైద్యం కోసం అయితే మాత్రం కేజీహెచ్ తరలించి వైద్యం చేయించాలని భీమిలి సూపర్డెంట్ ఫణికుమార్ తెలియజేయగా దీని నిమిత్తం ఫౌండేషన్ సభ్యుడు గుండాసు అరవిందు మాట్లాడుతూ రేపు మాదాబత్తుల లక్ష్మిని వైద్యం నిమిత్తం కేజీహెచ్ చేర్పించి ఆమెకు అండగా నిలుస్తామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో శివ దళాయి గిడుతూరి సన్యాసిరావు గుండాసు అరవిందు నేరేళ్ల తేజ పాల్గొన్నారు.

### నరసాపురంలో ఘనంగా

# దుర్గాలమ్మ పండుగ మహోత్సవం



**చోడవరం, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని నరసాపురం గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత దుర్గాలమ్మ పండుగ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. పండుగ సందర్భంగా భక్తులంతా ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి పసుపు కుంకుమలు, చీర, సారే, ధూప ,దీప నైవేద్యాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డాన్స్ బేబీ డాన్స్ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు అమ్మవారిని దర్శించుకున్నారు. పాడి, పంటలు తో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్సరాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేర నాగ గంగాధర్, గ్రామ సర్పంచ్ దొడ్డి అప్పారావు, ఎం. పిటిసి సభ్యులు బుద్ధ లక్ష్మీ సింహాచలం నాయుడు, పాల సంఘం అధ్యక్షులు ఆడారి వెంకట అప్పారావు, టీ డిపి నాయకులు ఆడారి వెంకట అప్పారావు, బొడ్డేడ రమణ, రాయపు రాజుపేట సర్పంచ్ బొడ్డేడ రాముణాయుడు, అడ్డూరు ఎంపిటిసి రమేష్, స్థానిక నాయకులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ముసుగు తొల గించరా



**గాజువాక, జూన్ 28, మేజర్‌న్యూస్:** పెదగంట్యాడ లోని పెదనడుపూరు బర్మా కాలనీ సమీపం లోని భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్ జీవన్ రామ్ విగ్రహానికి సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ముసుగు వేశారు. ఎన్నికలు ముగియడం , కోడ్ ను ఎత్తి వేసినప్పటికీ నేటికీ కూడా ముసుగు తొలగించలేదు . ఇప్పటికైనా జీవి ఎంసి అధికారులు స్పందించి ముసుగు తొలగించాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఎమ్మెల్యేకు స్వామీజీ ఆశీర్వాదం



**నరసన్నపేట జూన్ 28 మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తికి కావలి విజయదుర్గా ఆస్థాన పీఠంశ్రీ పత్రి వీరబ్రాహ్మ స్వామిజి, కమిటీ సభ్యులు పోలాకి మండలం, మబుగాం గ్రామంలోఆశీర్వదించారు. క్యాంపు కార్యాలయంలో రమణమూర్తిని కలిసి, వేద మంత్రలతో ఆశీర్వదించారు.



















ఎంఎల్ఏ జగదీశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన

## విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు

-శుభాకాంక్షలు తెలిపిన గౌరీశ్వరరా వు, కాశీవిశ్వేశ్వరరావు, తదితరులు -ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అంద జేసిన తవిటాచారి, తిరుపతిరావు, తదితరులు



**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గం శాసనసభ్యు లు తోయక జగదీశ్వరికి కురుపాల నియోజకవర్గం పరిధిలోని విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్బంగా పార్వతీపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొమ్మనాపల్లి గౌరీశ్వ రరావు , ఉపాధ్యక్షులు అంపిలి శ్రీనివాసరావుతో పాటు, గరుగుబిల్లి మండలం సంఘ నాయకులు చింతాడ తవిటాచారి, కిర్లంపల్లి తిరుపతిరావు, ఆజ్జరాపు విశ్వేశ్వ రరావు, కురుపాం నుండి ముగడ పోలిరాజు, మరడాన సోమేశ్వ రరావు, జియ్య మ్మవలస నుండి ఎం రవికుమార్ , అరుణ్ కుమార్, ముగడ హరిబాబు, తదితరు లు శాసనసభ్యులు తోయక జగదీశ్వరిని మర్యాద పూర్వకంగా కలిశారు. అదే విధంగా ఎమ్మెల్యే జగదీశ్వరికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వబ్రా హ్మణుల సమస్యలు పరిష్క రించేందుకు చర్యలు చేపట్టాలని ఈసందర్బంగా ఎమ్మెల్యే జగదీశ్వ రిని సంఘనాయకులు కోరారు.

# అవినీతిపై యుద్ధం తప్పదు

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస/మందస, జూన్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పలాస మున్సిపాలిటీ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతిపై యుద్ధం తప్పదు ..? తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ శ్రేణులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గత ఐదేళ్లలో గతి తప్పిన పాలనతో పలాసను చీకటిమయం చేసేశారని పలాస తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గౌతు శిరీష ఆక్షేపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో టీడీపీ ముఖ్య నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి వార్డు కౌన్సిలర్, ఇంచార్జీ లు సైతం చురుగ్గా పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మున్సిపాలిటీలోని సమస్యలను ప్రస్తావించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు మాట్లాడుతూ వెయ్యికి పైగా టిడ్కో ఇళ్లను పూర్తి చేసి అలాగే వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఇళ్ల కోసం డీడీలు తీసిన లబ్ధిదారులకు బలవంతంగా జగనన్న కోలనీలో స్థలాలను కట్టబెట్టారని పేర్కొన్నారు. చాలా మంది డబ్బులు కట్టి ఇబ్బందులు పడుతున్నారని వారందరికి టిడ్కో ఇల్లు ఇవ్వాలని కోరారు. అలాగే హదూద్ ఇళ్లను కూడా పేదలకు అందించకుండా సంబంధించిన సాంకేతిక అంశాలను అధిగమించాలన్నారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని మెప్మా విభాగంలో అవినీతి జరుగుతోందని ఆరోపణలు వెల్లువత్తుతున్నాయని ఆ దిశగా దృష్టి



సారించాలని కోరారు. డ్వాక్రా సంఘాలకు న్యాయం చేయాలన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ తాత్కాలిక రైతు బజార్, నీటి సమస్యలను ప్రస్తావించారు. గతంలో రైతు బజార్ కు పునాది వేసిన స్థలంలోనే రైతు బజార్ నిర్మించాలని సూచించారు. వాటిని ఆనుకుని ఉన్న కర్ర బడ్డీల స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే బాగుంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి సమస్యపై మాట్లాడుతూ ఇంటి కూలాయి పైపుల ద్వారా మున్సిపాలిటీకి తాగునీరందించాలని సూచించారు. టీడీపీ రాష్ట్ర బీసీ సంఘ నాయకులు లొడగల కామేశ్వర రావు మాట్లాడుతూ పారిశుద్ధ్యం పనులు సక్రమంగా జరగడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై సానుకూలంగా శిరీష స్పందిస్తూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అర్హులైన వారికి టిడ్కో, హుదూద్ ఇళ్లను అందిస్తామన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన సంతోష్ మాత ఆలయం

**పలాస/మందస, జూన్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస, మందసలో వెలిసిన సంతోషిమాత అమ్మవారి మందిరం లో శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్త లు దర్శించుకుని పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయా నికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## మాజీ ఎంపీపీకి జన్మదిన శుభాకాంక్షలు



**పలాస/మందస, జూన్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం మాజీ ఎంపీపీ కి శు భాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర్ శివాజీ మందస ప్రముఖ ఉద్దా న జానపద గాయకులు, ఆత్మీ యులు, స్నేహశీలి, విద్యాధి కులు, నిగర్వి, సమాజ సేవకులు, పార్టీ అంటే ప్రాణం, గౌతు అంటే తన హృదయంలో గుడి కట్టే మనస్తత్వం, అనేక వేదికలపైన తన గాత్రంతో వినోదాన్ని ఉల్లాసాన్ని పంచడం, అందరూ కలిసి ఉండే విధంగా ప్రయత్నించడం, నమ్ముకున్న పార్టీని గానీ వ్యవస్థను గాని ఎప్పుడు వమ్ము చేయకుండా ఉండడం, ఎల్లప్పుడూ అందరివాడిలా ఉండడం, మంచి స్వభావం కలిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ మండల పరిషత్ అధ్యక్ష ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మందస మండలానికి ఆరుసార్లు ప్రాతినిధ్యం వహించి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసి జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న దాసరి తాతారావుకి హార్దిక హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలను రక్షిద్దాం చదివిద్దాం

-ఐసిడిఎస్ పథకాలు అమలుపై కళాజాత

-ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, అరుణకుమారిలు



**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్టుల ద్వారా అమలు చేస్తున్న పథకాలపై రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాజాతను కళాకారుల బృందం ప్రదర్శించారు. ఈ మేరకు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఐ సి డి ఎస్ ద్వారా అమలు చేస్తున్న పథకాలు గురించి బుర్రకథ రూపంలో వివరించారు. బాలికలను రక్షిద్దాం, బాలి కలను చదివిద్దాం, బాలల హక్కు లు, చట్టాలు బాల్య వివాహాలు నిషేధంతో పా టు అంగన్వాడీ కేంద్రాల యొక్క ఆవశ్యకత పై కళా జాతను నిర్వహించడం జరి గిందని కొమరాడ ఐసిడి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి, పెదగుడబ , రావివలస, సెక్టార్ల సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, అరుణకుమారిలు అన్నారు. ఈకార్య క్రమంలో అంగన్వాడీ వర్కర్లు ఎం సావిత్రి, చింతల అరుణ, పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకం జీవో పున రుద్ధరించేందుకై మంత్రికి వినతి

-ఎమ్మెల్యే జగదీశ్వరి ఆధ్వర్యంలో వినతి అందజేసిన మధు, రామ కృష్ణ, రాంబాబులు

-ఎత్తిపోతల పథకం నిర్మాణం జరిగితే ఎనిమిది వేల ఎకరాలు సస్య శ్యామలం

-పరిశీలన చేయాలని నార్త్ కోస్ట్ సి ఈ కి సూచించిన మంత్రివర్యులు సంధ్యారాణి



**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎత్తిపోతల పథకంకు నిర్మాణముకు .సంబంధించి ఇచ్చిన జీవోను పునరుద్ధరించాలని కోరు తూ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అక్కేన మధుసూదనరావు, టిడిపి నాయకులు డొంకాడ రామ కృష్ణ, అంబటి రాంబాబులు, శుక్ర వారం కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరితో కలిసి వినతి పత్రము ను అందజేశారు. తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని గిజబ, నందివానివలస, గ్రామాల సమీపం లో ఎత్తిపోతల పథకం నిర్మాణం నిమిత్తం అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 25వ తేదీన జీవో నెంబర్ 164 విడుదల చేయడం జరిగిందన్నారు. ఈజీవో ప్రకారం గరుగుబిల్లి మరియు, జి ఎం వలస, మండలాల్లో సుమారు 10 గ్రామాలకు సంబంధించి ఎనిమిదివేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు మూడు ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే మరికొన్ని నెలలలో పనులు ప్రారంభం అవుతాయి అనుకున్న సమయంలో వైకాపా ప్రభుత్వం రావడంతో ఆజీవోను రద్దు చేశారన్నారు. ఈమేరకు జలవనరులశాఖ నుంచి అన్ని అనుమతులతో వచ్చిన జీవోను మరల పునరుద్ధరించి సాగునీటి సమస్యను పరిష్క రించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రివర్యులు సంధ్యారాణిని మండల టిడిపి కన్వీనర్ మధు సూదనరావుతోపాటు, టిడిపి నాయకులు డొంకాడ రామకృష్ణ, అంబటి రాంబాబులు, కోరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి వర్యులు సంధ్యారాణి ఉత్తరాంధ్ర నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శంభంగి సుగుణాక రరావుకు పరిశీలన చేయాలని సూచించారు.

## తొలకరి నువ్వు పంటను దెబ్బతీసిన వర్షాలు

ఖరీఫ్ సీజనుకు రైతులకు తప్పని ఆర్థిక ఇబ్బందులు



**పద్మనాభం, జూన్ 27, మేజర్‌న్యూస్:** గత మూడు రోజుల నుండి వరుసుగా కురిసిన వర్షాలకు తొలకరి సీజనులో వేసిన నువ్వుపంట పూర్తిగా దెబ్బతింది. పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ఏప్రిల్ చివరి వారంలోను,మేనెల మొదటి వారంలోను రైతులు నువ్వుపంటను వేసారు. మొక్కదశలో ఉన్న పంటకు అప్పుడప్పుడు కురిసిన వర్షాలు బాగా ఉపయోగపడ్డాయి. దీంతో రైతులు వేలాది రూపాయలతో గొప్పులు తవ్వించారు. దీంతో పంట ఆశాజనకంగా ఉంది.దీనిని చూసి రైతులు మురిసిపోయారు.అయితే ప్రస్తుతం నువ్వు పంట కోత దశకు చేరుకుంది. ఈ సమయంలో గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు వల్ల ముదులలో నీరుచేరి నువ్వుపంట పూర్తిగా దెబ్బతింది. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. మదులలో చేరిన నీటిలో నుండి చేనును బయటకు తీసుకురావడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పంట పోవడం వల్ల రానున్న ఖరీఫ్ సీజనకి రైతులు అప్పులు చేయాల్సివస్తుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీప్ సీజను ముంచుకొస్తున్నా ఇటు ప్రభుత్వం రైతు భరోసా ప్రకటించలేదు, అటు బ్యాంకులు ఋణాలు ఇవ్వలేదని రైతులు ఆందోళనచెం దుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఋణసదుపాయం కల్పించి, త్వరలో రైతు భరోసా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

బాల కార్మిక నిర్మూలన మాసోత్సవాలలో

## భాగంగా కే. కోటపాడులో తనిఖీలు



**కే కోటపాడు, జూన్ 28, మేజర్‌న్యూస్:** కార్మిక నిర్మూలన మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కే. కోటపాడు లో సహాయ కార్మికాధికారి పి. సూర్యనా రాయణ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బేకరీలు ,హోటల్స్ , బట్టల షాపులు కు వెళ్లి తనిఖీలు నిర్వహించి బాల కార్మికులు ఎక్కడ లేనట్లు కనుగొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడా రు. 14 సంవత్సరముల లోపు బాలలను పనిలో చేర్చుకో రాదని, చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణంలో పనిచే స్తున్న వారందరికీ వారాంతపు సెలవులు ఇవ్వాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, చెప్పారు. ఈయన వెంట కే కోటపాడు ఐ సి డి ఎస్ ..సి డి పి ఓ మంగతా యారు. ఏ.ఎస్ఐ .రాయుడు, సీడ్ సమన్వయకర్త డేవిడ్ రాజ్, లోవరాజు తదితరులు ఉన్నారు.

## పారదర్శక పనులు నిర్వహణకే సోషల్ ఆడిట్

-గ్రామసర్పంచ్ బోను చంద్రి నాయుడు ఆధ్వర్యంలో గ్రామసభ -పాల్గొన్న ఏపీవో మండల గౌరీనాథ్

-ఉపాధి పనులపై గ్రామ సభ నిర్వహణ

**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పారదర్శక పనులు నిర్వహణకే సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని సామాజిక తనిఖీ బృందం డి ఆర్ పి బి శ్రీను అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో శుక్రవారం గ్రామపంచా యతీ సర్పంచ్ బోను చంద్రి నాయుడు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభను నిర్వహించారు. ఈమేరకు గ్రామపం చాయతీ పరిధిలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులు తనిఖీలు అనంత రం సామాజిక తనిఖీ బృందం సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించా రు. ఈ సందర్భంగా డి ఆర్ పి బి శ్రీను మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రస్తుతం ఆయా గ్రామపంచాయతీల్లో వ్యయం చేసిన నిధులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామాల్లో చేపట్టిన పనులను



తనిఖీ చేయడం జరిగిందన్నారు. తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ స్థాయిలో గ్రామసభను నిర్వహించా మన్నారు. అదే విధముగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుం దన్నారు. ఈసమావేశంలో ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ మండల గౌరీనాథ్ , గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు , సాంకేతిక సహాయకులు మర్రాపు భూలక్ష్మి, క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూసమస్య జటిలం కావడానికి

## రెవెన్యూశాఖ నిర్లక్ష్యమే కారణం

సిపిఎం నాయకులు విమర్శ



**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శివ్వాం గ్రామంలోని దళితులకు చెందిన భూములను గ్రామంలోని పెత్తందారులు ఆక్రమించుకు నేందుకు గత అనేక సంవత్స రాలుగా ప్రయత్నాలు చేస్తున్నార ని అందులో భాగంగానే గురువారం దళితులు సాగుచేస్తున్న భూముల వద్దకు వచ్చి దళితులపై దాడికి పాల్పడ్డారని సిపిఎం నాయకులు ఎం కృష్ణమూర్తి, బి వి రమణ, మన్మధరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, కే గంగునాయుడులు విమర్శిం చారు. ఈమేరకు శుక్రవారం శివ్వా%శీ% దళితుల భూసమస్య పై మండల తహశిల్దార్ కె జయ, పాలకొండ డిఎస్పి కృష్ణా రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగరాజు, సబ్ ఇన్స్పెక్టర్ అమ్మన్నారావు ఆధ్వర్యంలో బాధితులతో తహసిల్దార్ కార్యాలయం వద్ద జాయింట్ మీటింగ్ నిర్వహించా రు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ 1970లో ప్రభుత్వం శివ్వాం గ్రామంలోని 14 దళిత కుటుంబాలకు సర్వే నెంబర్లు 20,21, 23 ,26, 29, 30లలో 22ఎకరాల 80 సెంట్లుకు డీ పట్టాలు మంజూరు చేసిందన్నా రు. అప్పటినుండి దళితులు ఆభూములను సాగు చేసుకుని జీవనం సాగిస్తు న్నా రని తెలిపారు. దీని ఫలితమే ఈరోజు దళితులకు, బీసీలకు ,మధ్య ఘర్షణలకు కారణంగా మారిందని దుయ్య బట్టారు. దీనికి ప్రధానంగా రెవెన్యూ యంత్రాం గం యొక్క నిర్లక్ష్య ధోరణి కారణమని విమర్శించారు. ఇప్పటి కైనా అధికారులు దళితుల పేరున రికార్డుల్లో నమోదు చేయబడిన ప్రకారం దళితులకు సదరు భూమి అప్పగించాలని, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దళితుల పక్షాన పోరాడతామని హెచ్చరిం చారు. ఈమేరకు స్థానిక తహసిల్దార్ కె జయ , డి ఎస్ పి కృష్ణారావులు స్పందిస్తూ శివ్వాం దళితుల భూసమస్య సమస్య పరిష్కారానికి కొద్దిరోజుల్లోనే చర్యలు చేపడ తామని హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన హామీ చిత్తశుద్ధితో అమలు చేయాలని లేనియెడల ఈసమస్యపై జిల్లా వ్యాప్తంగా దళితులను, పేదలను సమీకరించి ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు.

## ఇంటి వద్దకే వెళ్ళి పించన్లు అందజేయాలి



**పలాస/మందస, జూన్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస మున్సిపాలిటీ సచివాలయం అడ్మిన్ లతో శుక్రవారం పార్టీ కార్యాలయంలో సమావేశం లో ఎమ్మెల్యే గౌతు శిరీష. పార్టీ లకు అతీతంగా లబ్ధిదారులు అందరికీ పించన్లు పంపిణీ చేయాలని .ఇంటి వద్దకే వెళ్ళి పించన్లు అందజేయాలని, స్థానిక నాయకులు తో కలిసి పంపిణీ చేయాలని. ఒకటి వ తేదీ కే వంద శాతం పించన్లు పంపిణీ పూర్తి చేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు.

## తోటపల్లి కుడిప్రధాన కాలువద్వారా సాగునీరు విడుదల

-సాగునీరు విడుదల చేసిన మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి

-రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

-సకాలంలో రైతులకు సాగునీరు అందించడమే ధ్యేయం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**గరుగుబిల్లి , జూన్ 28, మేజర్‌న్యూస్:** తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ద్వారా ఏడాది ఖరీఫ్ సీజన్ కి సంబంధించి శుక్రవారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సాగునీటిని విడుదల చేశారు. ఈమేరకు మంత్రివర్యులు సంధ్యా రాణి తో పాటు కురుపాం నియోజ కవర్గం ఎమ్మెల్యే తోయక జగదీ శ్వరి ,పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రతో పాటు, ఉత్తరాంధ్ర నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శంబంగి సుగుణాకరరావులు పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా కుడి ప్రధాన కాలువ హెడ్స్ స్లూయిస్ వద్ద తోటపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ కాలువల్లో పూడికలు, తుప్పలు, తొలగించి శివారు గ్రామాల భూము లకు సైతం నీరు అందించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అపర భగీరధుడని అప్పట్లో తోటపల్లి ప్రాజెక్టును ప్రారంభించి శ్రీకాకుళం , విజయన గరం, పార్వతిపురం మన్యం జిల్లాలను సస్యశ్యామలం చేశారని తెలిపారు. తోటపల్లి, జంజావతి ప్రాజెక్టులతో పాటు, పూర్ణపాడు లాభేసు వంతెన నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఈసందర్భం గా మంత్రివర్యులు చెప్పారు. తెలుగు దేశం ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని తెలిపారు. సమావే శానికి అధ్యక్షత వహించిన కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ రైతులకు తోటపల్లి ప్రాజెక్టు ద్వారా నిరాటం కంగా సాగునీరు అందిం చడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమ న్నారు. పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ శివారు భూములకు సైతం సాగునీరు అందే విధముగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రెడ్డి రామ చంద్రరావు, డి ఈ లు తంగుడు రఘునాధనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురు షోత్తంనాయుడు, అక్కేన మధు సూదనరావు, అంబటి తవిటినాయు డు (రాంబాబు), కోట భరత్ కుమార్ (సుమన్), ముదిలి బాబు విజయ వాంకుశం, ఎడ్ల శ్రీనివాసరావు, బొత్స జగదీష్, వేమల శ్రీనివాసరావు, నగిరెడ్డి సింహాచలంనాయుడు, వావిలపల్లి దివాకర్ , కలమట అరుణకుమార్ , జే ఈ లు శ్రీనివాసరావు, బిడ్డిక శ్రీకాంత్, తది తరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో హెచ్సీజీ భాగస్వామ్యం

**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** ప్రముఖ క్యాన్సర్ కేర్ నెట్‌వర్క్‌లలో ఒకటైన హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (హెచ్ సీ జీ), ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లోని మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ని ఎంటర్‌ప్రైజ్ విలువ కోసం కొనుగోలు చేస్తున్నట్లు హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ బి.ఎస్. అజయ్‌కుమార్, రాజ్ గోర్, డా. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మురళీ కృష్ణ వోన్నా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆ శు క్రవారం వారు మీడియా తో మాట్లాడుతూ 1986లో స్థాపించబడిన, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అత్యధిక మార్కెట్ వాటాతో వైజాగ్‌లో సమగ్ర క్యాన్సర్ కేర్ అందించే ప్రముఖ ప్రొవైడర్‌గా అవతరించిందన్నారు. 3వైజాగ్ రీజియన్‌లో ఆధిపత్య వాటాతో.ఆసుపత్రిలో 196 ఆపరేషనల్ పడకలు ఉన్నాయని, 2 ఎల్ ఐ ఎన్ ఏ సి యంత్రాలు, 1 పిఈ టి సి టి స్కానర్, 1 రోబోటిక్స్ సర్జరీ సిస్టమ్, అంకితమైన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్‌తో సహా అధునాతన వైద్య మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. దాని వైద్య బృందంలో 12 మంది సర్జికల్, 6 రేడియేషన్ 4 మెడికల్ ఆంకాల జిస్టులతో సహా 31 మంది వైద్యులు ఉన్నారన్నారు. 'ఆంకాలజీ కేర్‌లో అగ్రగామిగా ఉన్న హెచ్‌సిజి మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో మరింత మెరుగైన సేవలు క్యాన్సర్ రోగులకు అందిస్తాయన్నారు. విశాఖపట్నం తో పాటు ఉత్తరాంధ్ర ప్రాంత వాసులందరికీ మెరుగైన వైద్య సేవలు అందుతాయని చెప్పారు.

## అధునాతన డిజైన్లతో ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లు



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** అదనాతనమైన డిజైన్లతో ప్లాటినం ఆభరణాల శ్రేణి ప్లాటినం లవ్ బ్యాండ్లను అందుబాటులో తీసుకు వచ్చినట్టు ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ చెప్పారు. 95 శాతం స్వచ్ఛమైన అరుదైన ప్లాటినం, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమకు అత్యుత్తమమైన చిహ్నంగా నిలుస్తాయన్నారు. 'మెటల్ ఆఫ్ లవ్' అని పిలవబడే ప్లాటినం, ప్రేమ ఐక్యత కు సంబంధించి యువ తరం యొక్క వివరణను నిర్వచించే కొత్త-యుగం విలువలతో ప్రతిధ్వనిస్తుందన్నారు. ఈ సీజన్‌లో, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు హృదయాలను ఆకర్షిస్తాయని, ట్రెండ్‌లను సెట్ చేస్తున్నాయన్నారు. శాశ్వతమైన అందం, సాటిలేని మన్నికకు ప్రసిద్ధి చెందిన ప్లాటినం కలకాలం చక్కదనం సమకాలీన శైలిని కోరుకునే జంటల అవసరాలను తీరుస్తుందన్నారు. ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌ల విషయానికి వస్తే, 'త్రీ స్టోన్' లేదా 'ట్రినిటీ' రింగ్‌లు సన్నిహిత సంబంధాల కోసం రెండు రత్నాలను జత చేయడంతోపాటు ప్రముఖులు ఇష్టపడే 'టోయ్ ఎట్ మోయి' శైలి కూడా రత్నాలను ఎంచుకుంటున్నారన్నారు. వజ్రాలకు మించి, వివిధ కట్‌లు, రంగులు డిజైన్‌లను అన్వేషించడం కూడా ఇటీవలి కాలంలో నగరవాసులు చేస్తున్నారు.." అని అన్నారు.

## మంత్రివర్యులు సంధ్యారాణిని సన్మానించిన టిడిపి నాయకులు

-శాలువా కప్పి సన్మానించిన మధు, పురుషోత్తంనాయుడు, రాంబాబు, సింహాచలంనాయుడులు

-ఎమ్మెల్యే జగదీశ్వరి ఆధ్వర్యంలో మంత్రివర్యులకు సన్మానం

**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** తోటపల్లి ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ%శీ% మరియు, గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణిని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణికి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కేన మధుసూదనరావు, మర్రాపు పురుషోత్తంనాయుడు, అంబటి తవిటినాయుడు (రాంబాబు), మరడాన సింహాచలంనాయుడు, తదితరులు పుష్పగుచ్చాలు అంద జేశారు. అనంతరం మధుసూదన రావు, పురుషోత్తంనాయుడు, తవిటినాయుడు, సింహాచలం నాయుడులు మంత్రివర్యులు సంధ్యారాణికి శాలువా కప్పి ఘనం



గా సన్మానించారు. అదే విధంగా మండలానికి సంబంధిం చిన పలు సమస్యలను పరిష్కరిం చాలని మంత్రివర్యులను కోరారు.